26/9/56

GOLKONDA PATRIKA
Hyderabad . Dn.

సంపుటి 9 ... సంచిక 238
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... బుధవారం
26—9—1956

తెలంగాణా జాతీయ దినపత్రిక

Estd 1925 RegH

గోలకొండపత్రిక

100306

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

సౌదీఅరేబియా రాజుతో నెహ్రూ భేటీ

రియాద్, సెప్టెంబర్: 25 నిన్న యిక్కడికి విచ్చేసిన భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడు సౌదీ అరేబియారాజుతో రెండుగంటలసేపు సమావేశమైనారు. సౌదీ అరేబియా ప్రధాని ఫైసల్, భారతవిదేశాంగ వ్యవహారాలమంత్రి డా॥ సయ్యద్ మహ్మద్ కూడా ఆసమావేశంలో పాల్గొన్నారు. వారు తమ తొలి సమావేశంలో సూయజ్ సమస్య తదితర అంతర్జాతీయ సమస్యల్ని చర్చించారట. అరబ్ రాజ్యాలన్నీ సూయజ్ సమస్యపై తటస్థతను బలపరుస్తున్నవని శ్రీ నెహ్రూకు సౌదీ అరాచెప్పారట.

అక్టోబర్‌మూడోవారంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసునాయకునిఎన్నిక

శ్రీగోపాలరెడ్డి, రంగాగారలకంటె శ్రీసంజీవరెడ్డికే ఎక్కువ అవకాశాలు

ఫ్రాన్స్, బ్రిటన్ చర్యల్ని కూడా చర్చించండి

భద్రతాసమితికి ఈజిప్ట్ అభ్యర్థన: పాశ్చాత్యరాజ్యాలు వ్యతిరేకిస్తాయట

రాజ్యసమితి, సెప్టెం 25

ఈజిప్టుకువ్యతిరేకంగా ఫ్రాన్స్, బ్రిటన్ మున్నగు కొన్నిరాజ్యాలు తీసుకోదలంచిన చర్యల ను గురించి లండన్‌లో సమావేశమయి చర్చించాలనిండగా ఈజిప్టుప్రభుత్వం రాజ్యసమితి భద్రతా సంఘాన్ని కోరింది.

ఫ్రాన్స్, బ్రిటన్‌లు ఈజిప్టుకు వ్యతిరేకంగా తీసుకొనే చర్యలు రాజ్యసమితి ఛార్టరుకుఅననుకూలమే గాక శాంతి భంగకరంకాబట్టి ఈ విషయంభద్రతాసంఘం ఎజెండాలో చేర్చి చర్చించవలసినదేనని ఈజిప్టు అభ్యర్థనలోఉంది.

భద్రతాసమితి అధ్యక్షుడు ఎమిలియోఆర్యూనెజ్ పోర్చాండో, రాజ్యసమితిలోని ఈజిప్టు శాశ్వత ప్రతినిధి ఓమర్‌లుట్‌ఫీల మధ్య సమాలోచనల అనంతరం యీఅభ్యర్థన కాలించబడింది.

భద్రతాసమితి రేపు సమావేశం కానున్నది. సమితి కాబ్కాలికఎజెండాలో యిది రెండవఅంశంగాఉండగలదట. తనలైన ఎజెండా రేపటి సమావేశంలో తయారవుతుంది.

పాశ్చాత్యరాజ్యాలు వ్యతిరేకిస్తాయట

రేపు భద్రతాసమితి సమావేశమయినప్పుడు ఈజిప్టు కాలించిన అభ్యర్థనను బట్టి భద్రతాసమితిలో చర్చ జరుగడాన్ని పాశ్చాత్య రాజ్యాలు వ్యతిరేకించబోతున్నట్లు కూడా తెలుస్తున్నది.

ఈజిప్టు భద్రతాసమితిలో సభ్యత్వంలేని రాజ్యంకాబట్టి ఎజెండా నిర్ధారింపబడినతర్వాత చర్చలకు హాజరుకావలసిందిగా ఆహ్వానింపబడవలసిఉంటుంది.

ఎజెండానిర్ణయంలో వీటోవ్యవహారం పొనగడుటకుగా మెజార్టీగనుక నిర్ణయిస్తే బ్రిటన్, ఫ్రాన్సుల అభ్యర్థనమాత్రమే ఎజెండాలోకి ఎక్కవచ్చుననుకుంటున్నారు.

ఎజెండా త్వరలో నిర్ణయమైతే చర్చలకు ఈజిప్టు అహ్వానించాలేదాఅన్న అంశాన్ని ప్రభుత్వం భద్రతాసమితి నిర్ణయించవలసిఉంటుంది. ఈజిప్టునువిలువడానికి కాన్సిల్‌కు ఏమీఅభ్యంతరంలేదు- కాని దీనికెనుకెంటనే కాను చర్చలలో పాల్గొంటానని ఇజ్రాయిల్ కోరవచ్చు.

ఈవ్యవహారాలన్నీ తేలినతర్వాత భద్రతాసంఘం అక్టోబరు 3 వరకు వాయిదాపడుతుంది. తర్వాత అనలు సమస్య చర్చకు తీసుకోబడుతుంది.

అక్టోబరులో సూయజ్ చర్చలకు పాశ్చాత్యరాజ్యాలు తమ విదేశాంగమంత్రులను పంపిస్తాయట.

కాబట్టి అక్టోబరులో సూయజ్ చర్చలు లండన్‌లోకాక న్యూయార్కులో జరుగగలవన్నమాట.—

అమెరికావిమానప్రమాదం

సాలిడా, సెప్టెం 25

అమెరికా వైమానికదళానికి చెందిన రెండు ఇంజన్‌లుగల ఒక విమానం ఇక్కడికి సమీపంలోగల పర్వతశిఖరానికి ఢీకొనడం వల్ల అందులోఉన్న నలుగురు ప్రయాణీకులు మరణించారు. వారి శవాలు ఆప్రాంతంలోనే లభించాయని తెలిసింది.

ఈ యేడాది పశ్చిమ బెంగాల్‌లో ఇది నాల్గో జనరల్ సమ్మె. ఈ సాయంత్రం బహిరంగ సభతో యీ హర్తాల్ ముగుస్తుంది.

పశ్చిమ బెంగాల్‌లో బ్రహ్మాండమైన హర్తాల్

ఈ యేడాది ఇది నాల్గోసారి: ధరల పెరుగుదలకు నిరసన

కలకత్తా, సెప్టెం 25

జీవితావసర వస్తువులైన ఆహార ధాన్యాలు, వస్త్రం-వీటిధరలు అమితంగా పెరిగిపోయినందున, వాటిని సరస స్థాయికి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతున్నందున నిరసన తెలుపుతూ దాదాపు 10 లక్షలమంది పారిశ్రామిక కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు యీరోజ పశ్చిమ బెంగాలులో సమ్మె చేశారు- రవాణా సౌకర్యాలన్నీ బంధయ్యాయి- ఈ సమ్మెను దాదాపు పక్షాలు, వాటిఆధీనంలోఉన్న కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థలు నిర్వహించాయి.

నేడు యీ సమ్మెవల్ల కలకత్తా నగరంలోగల దాదాపు వెయ్యి రబ్బరు టాక్సీలు, ట్రాములు మూలపడ్డాయి- కొన్ని టాక్సీలు, రిక్షాలు మాత్రమే అక్కడక్కడ నడిచాయి. అన్ని ప్రయివేటు కార్లనుకూడా కాలంటీర్లు ప్రతి వీధిలోనూ ఆపివేశారు.

ప్రదర్శకులు రైలుమార్గం మీద ప్రాణాలాపడడంవల్ల రైళ్ళ రాకపోకలుకూడా ఉదయం 7-30 లకు స్తంభించాయి- కార్మికులు లోకోషెడ్డు బయట నిలబడి ఇంజన్ డ్రైవరులుయటికి రాకుండాచూశారు- కలకత్తాన రావలసిన రైళ్ళను తూర్పు రైల్వేలోని అండాల్, చంద్రనగర్, బర్ద్వాన్, బిలాస్‌పూర్‌లలో ఆపివేశారు- అగ్నేయ రైల్వేలో మద్రాసు, బొంబాయి మెయిళ్ళను కలకత్తాన 72 మైళ్ళదూరానగల ఖరగ్‌పూర్ వద్ద ఆపివేశారు- మిగతా రైళ్ళనుకూడా ఆయా స్టేషన్‌లలో నిలుపబెట్టారు.

సీల్దా స్టేషన్‌లో కూడా కాంతి శీతలు ఆటంక పరిచినందున ఉదయం 7 నుండి ఉక్కు రైలుకూడా నడుపలేదు- నడుపవలసిన రైళ్ళన్నీ సీల్దా, డండం స్టేషన్లమధ్య క్యూలో నిలిచి ఉన్నాయి.

విమానాలు మాత్రం నడిచాయి. పోలీసు కారులూ మధ్య-ప్రయాణీకులకు విమానాశ్రయానికి చేరవేశారు. నేడు అంతటా పాఠశాలలు, కళాశాలలు పూర్తిగా మూసివేయబడ్డాయి. ఉద్యోగులు ఎవ్వరూ రానందున పశ్చిమ బెంగాల్ సెక్రటేరియట్, ఇతర వ్యాపారసంస్థలూ దాదాపు మూసివేయబడినట్లే పని చేశాయి.

ఈ సమ్మె సందర్భంగా దాదాపు 900 మంది అరెస్టయ్యారు. రాత్రికి రాత్రి 300 మందిని అరెస్టు చేశారు. ఈ అరెస్టులు వివిధ రాజకీయ పక్షాలను అణచడానికి ఉద్దేశించినవి కావనీ, నగరంలో అల్లర్లు జరుగకుండా దుర్మార్గులను జాగ్రత్తగా ఉంచడానికే ఉద్దేశించబడ్డాయనీ పోలీసు అధికారులు స్పష్టం చేశారు.

సినిమా హాళ్లలోకూడా మ్యాటినీ ఆటలు నిలిపి వేయబడ్డాయి.

ప్రయివేటు కార్ల డ్రైవర్లను కోస్తున్న నేరంమీద 7 గురు అరెస్టయ్యారు- మరే దుస్సంఘటనా జరుగలేదు-నగరమంతా ప్రశాంతంగానే ఉంది.

శ్రీగోపాలరెడ్డి, రంగాగారలకంటె శ్రీసంజీవరెడ్డికే ఎక్కువ అవకాశాలు

రాధాకృష్ణన్ దూరప్రాచ్య పర్యటనకు ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెం 25

ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇండోనీషియా, జపాన్ చైనాలలో మూడు వారాల పాటు పర్యటించడానికిగాను నేడు బయలుదేరివెళ్ళారు. ఆయన ఇండోనీషియాలో ఐదురోజులు, జపానులో 8 రోజులు చైనాలో 10 రోజులు పర్యటిస్తారు.

పాలం విమానాశ్రయంలో కేంద్ర మంత్రులు, విదేశ రాయబారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆయనకు వీడ్కోలిచ్చారు.

డా॥ రాధాకృష్ణన్ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ అంతర్జాతీయ సమస్యలనుగురించి చాతకడవలసిన అవసరంలేదన్నారు. తూర్పు దేశాల పర్యటనకు చాల ఆతృతంగా ఉన్నాననీ, వాటినుండి చాల నేర్చుకోవలసి ఉన్నదనీ అయన న్నారు.

కలకత్తాకు చేరిక

కలకత్తా, సెప్టెం 25: డా॥రాధాకృష్ణన్ ఢిల్లీనుండి నేటి సాయంత్రం యిక్కడికి చేరుకొన్నారు- రేపు ఉదయం ఆయన సింగపూర్‌కు బయలుదేరి వెళుతారు.

శ్రీ బూర్గుల, కళా వెంకట రావు గారలుకూడ ఆయననే బలపరుస్తారట

హైద్రాబాద్, సెప్టెం 25

నవంబర్ 1 న ఏర్పడనున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నుకొనేనిమిత్తం ఆంధ్ర, తెలంగాణ కాంగ్రెసు శాసనసభ్యుల సంయుక్త సమావేశం అక్టోబర్ 15 నుండి 20 మధ్య ఎప్పుడైనా జరుగుతుందని తెలుస్తున్నది.

నాయకత్వానికి ప్రయత్నిస్తున్న శ్రీ కాసువాడ గోపాలరెడ్డి, శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆచార్య ఎన్.జి.రంగాల తరఫున ప్రచారం జరుగుతున్నది.

ఆంధ్ర శాసనసభలో ప్రస్తుతం 146 గురు కాంగ్రెసు సభ్యులున్నారు. (మొత్తం సభ్యులసంఖ్య196) తెలంగాణలో బారిసంఖ్య 50, మొత్తం 196.

మొత్తం ఆంధ్ర శాసన సభ్యులు 146 గురిలో శ్రీ సంజీవరెడ్డి వర్గంవారు 68 గురు, శ్రీ గోపాలరెడ్డి వర్గంవారు 30 మంది, ఆచార్యరంగా వర్గం 35 శ్రీ కల్లూరి చంద్రమౌళి వర్గం 6, శ్రీ కొన్నేటి విశ్వనాథం పక్షంవారు 7 గురు అని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

తెలంగాణలోగల 50 మంది కాంగ్రెసు శాసనసభ్యులలో 36 మంది నిర్మాణబద్ధంగా శ్రీ సంజీవరెడ్డివర్గానికి మద్దతుయివ్వడానికి నిశ్చయించారని తెలుస్తున్నది. శ్రీవిశ్వనాథం పక్షంలోని 5 గురు శాసనసభ్యులు కూడా శ్రీసంజీవరెడ్డిని బలపరుస్తున్నారట. నాయకత్వానికి పోటీజరిగితే శ్రీసంజీవరెడ్డిని 196 గురిలో 110 మంది బలపరుస్తారని తెలుస్తున్నది. శ్రీకళా వెంకటరావు కూడా శ్రీసంజీవరెడ్డికే బలపరుస్తున్నారట.

ఈలోగా ఏకగ్రీవంగా నాయకుని ఎన్నికను జరిపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈఎన్నిక వివాదంలో చిక్కుకొనరాదనిప్రస్తుత హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీబూర్గుల రామకృష్ణారావు నిర్ణయించుకొన్నారట.

పోటీ తప్పనిసరిఅయితే శ్రీసంజీవరెడ్డినే అయన బలపరుస్తారట.

తెలంగాణ ప్రజల ఆదరాభిమానాల్ని పొందడానికిగాను జనరల్ ఎన్నికల వరకూ అయినా తెలంగాణకు చెందిన ముఖ్యమంత్రి ఉండాలని భావించబడుతున్నది. శ్రీసంజీవరెడ్డి, గోపాలరెడ్డిగారలు బలపరిస్తే ముఖ్యమంత్రి పదవిని స్వీకరించడానికి శ్రీరామకృష్ణారావు సిద్ధమేనట.

ఉభయ ప్రాంతాల నాయకుల చర్చలు

కర్నూలు, సెప్టెం 25

ఆంధ్ర, తెలంగాణకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు త్వరలో సమావేశమై ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ నాయకత్వం గురించి చర్చిస్తారని తెలుస్తున్నది.

నాయకుని ఎన్నికను ఏకగ్రీవంగా జరిపించడానికి యింకనూ ప్రయత్నాలు జరుగుతున్నవి. ఆంధ్రనుండి శ్రీ గోపాలరెడ్డి, సంజీవరెడ్డి, రంగాగారలు, తెలంగాణనుండి శ్రీ రామకృష్ణారావుపేర్లు ఈ సందర్భంలో వినవస్తున్నవి.

శ్రీసుబ్రమణ్యంఏకగ్రీవఎన్నిక

బెంగళూరు, సెప్టెంబరు 25

మైసూరు లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు శ్రీ సుబ్రమణ్యం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ వి. టి. కావ్యం అకాల మృత్యువువల్ల ఖాళీయైన పదవిని శ్రీ సుబ్రమణ్యం పూరించారు.

ఎవరికి వారే పోటీ చేయాలి జనరల్ ఎన్నికలపై శ్రీ అశోక మెహతా

నాగపూర్, సెప్టెం 25

వచ్చే జనరల్ ఎన్నికలలో వివిధ రాజకీయ పక్షాలు ఒప్పందాల ప్రాతిపదికగా గాక తమ తమ విధానాలతో పోటీచేయాలని ప్రజాసోషలిస్టుపార్టీనాయకుడు శ్రీ అశోక్ మెహతా, ఎం. పి. నేడిక్కడ అన్నారు.

ఎన్నికలు దక్కని విద్యావిధానయిక ఉద్యమంగా నిర్వహించబడాలనీ అప్పుడే ప్రజాస్వామ్యానికి సార్థకత ఉంటుందనీ ఆయనన్నారు. కాంగ్రెస్ పార్టీ మరియు ప్రధాని నెహ్రూ సరియైన మార్గదర్శకత్వాన్ని వహించినప్పుడే అట్టి ఉద్యమం సాధ్యమని ఆయనన్నారు.

ప్రతిపక్షాలన్నిటినీ యిటీవలి ఢిల్లీ ప్రసంగంలో ప్రధాని విమర్శించడం సమంజసంకాదని శ్రీ అశోక మెహతా అన్నారు.

రేడియో, పత్రికలద్వారా ప్రతిపక్షాలుకూడా పాలనీ ప్రకటనలు చేయడానికి ప్రభుత్వము అవకాశమివ్వాలని.

కమ్యూనిస్టుల ఐక్య సంఘటనలు హైద్రాబాదు, మద్రాసు, తిరువాన్కూర్‌లలో ఎన్నికలైన తరువాత జరుగుతూనేఉంటాయనీ ఆయనన్నారు- పి-ఎస్-పి-వారితోగాక తమ విధానాలకు అనుగుణంగా ఉండే పార్టీలతో ఒప్పందాలకు రాగలదన్నారు-

అక్టోబర్ 15 లోగానే ఉద్యోగుల బదిలీ

నవంబర్ 1 నుండి కొత్తరాష్ట్రాలలో పనిచేయడానికిగాను ప్రభుత్వ చర్య

హైద్రాబాద్, సెప్టెంబర్ 25

హైద్రాబాద్ ప్రభుత్వ నాన్‌గజిటెడ్ ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగులను ఆంధ్ర ప్రదేశ్, బొంబాయి, మైసూరు రాష్ట్రాలకు కేటాయించిన విషయం ఆయా ఉద్యోగులకు తెలుపబడింది. గజిటెడ్ ఉద్యోగులకు త్వరలో ఈ విషయం తెలియజేస్తారు.

నూతన ప్రదేశాలలో నవంబర్ 1న ఉద్యోగాలలో చేరడానికిగాను వారిని అక్టోబర్ 15వ తేదీలోగానే ఆయా రాష్ట్రాలకు కేటాయించడం జరుగుతుందని ఒక అధికార ప్రతినిధి అన్నారు.

ఆంధ్ర, బొంబాయి, మైసూర్ రాష్ట్రాలలో సంప్రతించిన తరువాత వారి కేటాయింపు విషయమై జాబితాలు తయారు చేయబడినవి. కేంద్ర హోంశాఖ ఆమోదం కొరకు పంపి ఉన్నారు.

హైద్రాబాదు ప్రభుత్వములో 100,000మంది నాన్‌గజిటెడ్ ఉద్యోగులున్నారు- అందు నాల్గోవరుసు మంది నగరంలోగల సెక్రటేరియట్, వివిధ శాఖలలో పనిచేస్తున్నారు. మిగిలినవారు జిల్లాలలో ఉన్నారు- ఆయా జిల్లాలలోని వారిలో అధిక సంఖ్యాకులు తమ ప్రాంతాలలో కాక ఆయా నూతన రాష్ట్రాలలో ఉండగలరని తెలుస్తున్నది. అయినా తెలంగాణ, మరాఠ్వాడా, కర్నాటకాలమధ్య మార్పిడిచేయగల ఉద్యోగుల జాబితా భాషా రీత్యా తయారింప బడింది. ఈ కార్యక్రమం అక్టోబర్ మధ్య నాటికి పూర్తవుతుంది.

చాలవరకు వివిధ శాఖలు, సెక్రటేరియట్‌లలోని ఉద్యోగులే బదిలీ చేయబడు తున్నారనీ, అందునూ 60 శాతి మంది ఆంధ్ర ప్రదేశ్‌లో ఉంచబడగా 25 శాతి బొంబాయి రాష్ట్రానికి, 15శాతి మైసూరు రాష్ట్రానికి తరలించబడుతారని తెలుస్తున్నది. మూడు ప్రాంతాల జనాభా ప్రాతిపదికపై ఈ శాతి నిర్ణయించబడింది.

బొంబాయికి కేటాయించబడిన వారు బొంబాయి, నాగపూర్, బొంగాబాద్‌లలో ఎక్కడ ఉండగోరేది తెలుపవలసిందిగా కోరబడినారు.

ఉత్కళపై ఉస్మానియా గెల్పు

అంతర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీలో

నాగపూర్, సెప్టెంబర్ 25

అంతర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీలో నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉత్కళ విశ్వవిద్యాలయాన్ని ఓడించినది.

నాగపూర్ విశ్వవిద్యాలయం ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఓడించినది.

సూయజ్ సమస్య పరిశీలనకు బాండుంగ్ రాజ్యాల సమావేశం

ఇండోనీషియా ప్రధాని అలీ శాస్త్రి మిజోజో సూచన

జకార్తా, సెప్టెంబర్ 25

బాండుంగ్ సమావేశంలో పాల్గొన్న ఆసియా, ఆఫ్రికా దేశాలు సమష్టిగా సూయజ్ సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని ఇండోనీషియా ప్రధాని అలీ శాస్త్రి మిజోజో ఆ దేశాల అధినేతలకు సందేశంపంపించినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

బాండుంగ్ సమావేశానికి అధ్యక్షత వహించిన శాస్త్రిమిజోజో పంపించిన ఈ సందేశం గత వారం లోగల అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితిని తేలికగ్రక్కన్నది.

సూయజ్ సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడంలో కొలంబో రాజ్యాలయిన ఇండియా, పాకిస్తాన్, బర్మా, సిలోన్, ఇండోనీషియాలతోనూ, ఈజిప్టుతోనూ తమ సంబంధాల్ని దృఢతరం చేసుకోవాలని బాండుంగ్ సమావేశంలో పాల్గొన్న 29 దేశాలూ కోరబడినవి.

ఫ్రాన్సు, బ్రిటన్ తదితరసూయజ్ వినియోగదార్లకుకూడ అట్టి సందేశాలు పంపించబడినట్లు ఆ ప్రతినిధి అన్నారు.

భారతీయ వాచ్‌మ్యాన్ హత్య

సింగపూర్, సెప్టెం 25

"సింగపూర్ స్టాండర్డ్" అను ఇంగ్లీషు దిన పత్రికకు సంబంధించిన భారతదేశ వాచ్‌మ్యాన్‌ను (కావలివాడు) కమ్యూనిస్టులు హత్యచేశారని తెలిసింది. సింగపూర్ ముఖ్యమంత్రి శ్రీలిమ్ యూహ్యూహాన్ యీ విషయంలో తక్షణం పరిశోధన జరిపించాలిసిందిగా పోలీసువారికి ఆజ్ఞ ఇచ్చారు.

నవంబర్ 1 తరువాత ఉద్యోగుల పంపిణీ

జరుగవచ్చునని పండిట్ రవిశంకర్ శుక్లా సూచన

భోపాల్, సెప్టెంబర్ 25

మిగిలిన అన్నిరాష్ట్రాలలోకాటు నవంబర్ 1 వ తేదీనసే కొత్తమధ్యప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినా ఉద్యోగుల విభజనకరణ తదితర సమస్యలు నవంబర్ 1 తరువాతనే పరిష్కరింపబడుతాయని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పండిట్ రవిశంకర్ శుక్లా నేడు తెల్లడించారు.

సమిష్టి మద్రాసు రాష్ట్రంనుండి ఆంధ్ర రాష్ట్రం విడిపోయే టప్పుడు జరిగిన విధానాన్ని ఆయన వివరించి ఎన్నో యిబ్బందుల్ని ఎదుర్కొనవలసివస్తుందన్నారు.

కాంట్రాక్టు మంత్రి వర్గాన్ని గురించిప్రశ్నించగావచ్చేనెల మూడు వారంలో పార్టీనాయకుని ఎన్నిక జరుగుతుందని ఆయనన్నారు. కాను నూతన రాష్ట్రమంత్రివర్గంవిషయమై కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు.

తెలంగాణతో సహా 7 ప్రాంతాలకు ప్రత్యేక పి.సి.సి.లు

కాంగ్రెసు అధిష్ఠానవర్గ అంగీకారం

న్యూఢిల్లీ, సెప్టెం 24

ద్వైధరాష్ట్రాల నిర్మాణానికిగాను విలీనం అవుతున్న అనేక రాష్ట్రాలకు ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు ఉండగలవని తెలుస్తున్నది. ఆయా రాష్ట్రాలు వాంఛించినట్లయితే ప్రత్యేక పి.సి.సి. లుండవచ్చునని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అంగీకరించినది.

విలీనంఅయిన తరువాతకూడతమకు ప్రత్యేక పి-సి-సి-లు ఉండాలని మధ్యభారత్, వింధ్య ప్రదేశ్, మహాకోశల, విదర్భ, గుజరాత్ మహారాష్ట్ర, తెలంగాణలు తెలియచేసినవట.

హైద్రాబాద్‌లోని మరాఠ్వాడా కర్నాటక ప్రాంతాలకు పూర్తి స్థాయి పి-సి-సి- లుగాక అడ్‌హాక్ కాంగ్రెసు కమిటీలు ఉండగలవని తెలుస్తున్నది. వీటికి ప్రత్యేక ఎన్నికల కమిటీలుకూడ ఉంటాయి అయినవి. ఆంధ్రలో విలీనం కానున్న తెలంగాణకు ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెస్ మరియు, ఎన్నికల కమిటీ ఉండగలవు.

బంబాయిమాత్రం ఒకే పి-సి-సి- ఉండగలదు.

నవబొంబాయి ముఖ్యమంత్రిగా చ్యవన్?

మురార్జీకేంద్ర మంత్రి అయ్యే అవకాశాలు

బొంబాయి, సెప్టెంబర్ 25

బొంబాయి ప్రస్తుతముఖ్యమంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నవబొంబాయి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడానికి అంగీకారం తెలుపడం లేదట. కాను ముఖ్యమంత్రి పదవిని వదులుకోదలుస్తున్నట్లు ప్రధానికి, కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు ఆయన తెలిపారని కూడా అవగతమౌతున్నది. ఎవరు బాధితులినా మురార్జీ యీ విషయంలో తన నిర్ణయాన్ని మార్చుకోరని కూడా అంటున్నారు.

ఇక తన బలవంతపెట్టవద్దని కూడా ప్రధానికి, కాంగ్రెస్ హైకమాండుకు మురార్జీతెప్పారనీ అందువల్ల పార్లమెంటరీబోర్డు ఒక్క కోసమన్నా ఆయనసమ్మతిబొంబాయి ముఖ్యమంత్రిత్వానికి ఒప్పుకోరనీ ఆయన సన్నిహిత వర్గాలవారే చెబుతున్నారు.

ఇక మురార్జీ ముఖ్యమంత్రి కాకపోతే ప్రస్తుతి బొంబాయి రాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నవబొంబాయిముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయయోజకులు భావిస్తున్నారు. శ్రీ చ్యవన్‌కు బొంబాయి శాసనసభలోనిమహారాష్ట్ర, గుజరాతీ శాసనసభ్యుల బలం ఉండగలదట. మురార్జీకూడా శ్రీ చ్యవన్‌ను నూతన ముఖ్యమంత్రిగా నూదిస్తున్నారనిపిస్తుంది.

మురార్జీదేశాయి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని వదులుకుంటే తప్పనిసరిగా కేంద్రంలో మంత్రి అయ్యే అవకాశం ఉన్నదనే వలువురు భావిస్తున్నారు.

అక్టోబర్ 1 న రాజకోట్‌కు నెహ్రూ రాక

గాంధీ జయంత్యుత్సవాల సందర్భంలో

రాజ్‌కోట్, సెప్టెం 25

అక్టోబర్ మొదటి తేదీన ప్రధాని నెహ్రూ ఇక్కడికి వస్తున్నారు. ఈ రాష్ట్రంలో నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించే రాష్ట్రీయ సభ అను విద్యానంస్థ ఏర్పాటుచేస్తున్న గాంధీ జయంత్యుత్సవాలలో వీరు పాల్గొనగలరు. దీనినిమహాత్మాగాంధి మంధువు ఒకరు నిర్వహిస్తున్నారు.

ఇదేరోజు సాయంత్రం ప్రధాని నెహ్రూ ఒక బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ మరుసాడు సూత్రియ జ్ఞంలో పాల్గొని తర్వాత పిల్లలకై ఇక్కడ ఏర్పరచబడిన ప్రత్యేక ఆస్పత్రికి ప్రారంభోత్సవం చేస్తారు. ఇక్కడి నుండి మరుసాడు అహ్మదాబాద్‌కు వెళ్ళగలరు.

అభివృద్ధి స్కీముల అమలులో ప్రజా సహకారం

అవసరమని శ్రీ టి. హయగ్రీవాచారిగారి ఉద్బోధ

వరంగల్, సెప్టెం 25

వివిధ అభివృద్ధి స్కీముల అమలులో ప్రజలు సహకరించి సంక్షేమ సాధనకు తోడ్పడాలని జిల్లా బోర్డు ఉపాధ్యక్షుడు టి. హయగ్రీవాచారిగారు కర్కాలతాలూకా పెద్ద కొడిపాకగ్రామ పాఠశాల భవనమునకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలోని ముఖ్యాంశాల వివరిస్తూ పెరుగుతున్న ప్రజల అవసరాల పూర్తి చేయుటకై ప్రభుత్వం ఎక్కువడబ్బును ఆలాట్ చేయాలని కోరారు.

ఈసమావేశంలో స్కూళ్ళ ఇన స్పెక్టర్ హెచ్. రామయ్య, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. రామాచారిగారలు గూడా ప్రసంగించారు.

యుద్ధావశాశాలు

(ఆ-9-55)

అజయ ఘోష్ అభిప్రాయం

నాగపూర్, సెప్టెం 25

"ఈనాడు యుద్ధ ప్రమాదాలు కాశాలు చాలవరకు తగ్గిపోయాయి. సాయ్యవాద ప్రజాస్వామ్య శాంతి ఉద్యమశక్తి లీనాడు బలపడ్డాయి- అందువల్లసామ్రాజ్యవాదులు యుద్ధానికి దిగి తీరా అవకాశాన్ని ఎదుర్కోవడానికి యిష్టపడడం లేదు" అని భారత కమ్యూనిస్టుపార్టీప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ ఒక ప్రకటనచేస్తూ అన్నారు.

ప్రస్తుత సూయజ్ సమస్యను పరికిస్తే ప్రస్తుతప్రపంచం పంచేండ్లనాటి ప్రపంచంకన్న, లేదా 15 సంవత్సరాలనాటి ప్రపంచంకన్న ఎంతో విభిన్నంగా ఉందని స్పష్టంకాగలదని అజయఘోష్ తెలిపాడు.

స్థానికస్వపరిపాలనావిద్యాశాఖమంత్రి గోపాల్‌రావు ఎర్రోటేడు కామారెడ్డి, నిరిక్షిల్లలమీదుగా వేములవాడకు వెళ్లగలరు. వేములవాడ పట్టణకమిటీ కార్యాలయాన్ని దర్శించిన పిదప అక్కడినుండి కరీంనగర్‌కు వెళ్ళెదరు. హైద్రాబాద్‌కు హుజూర్‌నగర్ మీదుగా 27 వ తేదీన రాగలరు.

గోధుమపిండి (రోలర్ సీల్)
రు. 15-4-0. 40 శే॥ మణుగు
గోధుమపిండి (రిఫైల్)
రు. 16-0-0. 40శే॥ మణుగు
సంప్రదించండి.
జి. స్టేట్ మిల్స్
సిద్దంబర్ బజార్,
హైద్రాబాద్ - (ద)
ఫోన్ నెం. 5359.
K. P.



దుర్ముఖి సం॥ భాద్రపద శు॥ షష్ఠి ఉ॥ 7-21 సప్తమి తె॥ 5-49 రోహి ఉ॥10-18 మ. వ. 3-37 మొ॥ 5-10 వ. హస్తకార్తె మ॥ 2-54 గణగౌరీ వ్రతం.

ముక్కు

నాసిక స్వభావము గాలిపీల్చుట, విడుచుట. గాలియందు ముక్కునకు అభిమానము లేదు. కాని గాలినిపీల్చుట,విడుచుట దానికి సహజము. అట్లే, మనిషి నైజము క్రిమముగా నుండవలెను.

—వినోబా.

గోలకొండ పత్రిక
పోస్ట్ నెం. 3286
1956 సెప్టెంబర్ 26
బుధవారము

పురావస్తువుల రక్షణావశ్యకత

నాలుగు రోజుల క్రింద కొత్త ఢిల్లీలో కేంద్ర పురాతత్వ శాఖ సలహా సంఘము యొక్క వార్షిక సమావేశము జరిగినది. కేంద్ర విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు యీ సమావేశమును ప్రారంభించిరి. ఆ సందర్భమున వారు గావించిన ప్రసంగములో పురావస్తువుల రక్షణ యొక్క ఆవశ్యకతను ఉద్ఘాటించిరి. 1955-56 సంవత్సరమున పురావస్తువుల రక్షణ కొరకు తీసికొనిన చర్యలను గూర్చి మౌలానాసాహెబ్ గారు ప్రస్తావించి, భారతదేశ మందంతటను బౌద్ధక్షేత్రాలను మరమ్మతుచేసి రక్షించుట జరిగినదని తెలిపి, సాధించిన అభివృద్ధిని ప్రశంసించినారు. వివిధ రాష్ట్రాలలో పురాతత్వశాఖవారు ప్రాచీన భవనాలను, వాని ప్రాచీనవాస్తు పద్ధతికి భంగముకలుగని రీతిగా, పెద్ద మార్పులను జేయక, భద్రపరచవలెనని కూడ ఈ సందర్భమున సూచించినారు. మన దేశంలో ఈపని మౌలానా సాహెబ్ గారు సూచించిన రీతిగా జరుగుట మిక్కిలి అవసరము.

ఈ దృక్పథములో హైద్రాబాద్‌లోని ప్రాచీన నిర్మాణముల పరిస్థితిని పరిశీలించుట అవసరము. ఈ రాష్ట్రములోని కొన్ని నిర్మాణములను కేంద్ర ప్రభుత్వము స్వాధీనము చేసికొనినది. అజంతా, ఎల్లోరా, మాస్లి, బీదర్, ఆలంపురము, హనుమకొండ వేయి స్తంభాల దేవాలయము, రామప్ప దేవాలయము మొదలైనవి ఈ విధముగా కేంద్రప్రభుత్వము స్వాధీనము చేసికొనిన వానిలో చేరియున్నవి. కాని హైద్రాబాద్‌లో మిగిలిన ప్రాచీన వాస్తు ప్రాధాన్యముగల నిర్మాణాలు యింకను అసంఖ్యాకముగా నున్నవి. వీనిలో ఘనపురము (రామప్ప సమీపమున), సంగమేశ్వరము (ఆలంపురము తాలూకా), ఉమా మహేశ్వరము (అచ్చంపేట), పిల్లలమర్రి, దానగల్లు (నల్లగొండ) మొదలైనవి ఎన్నియో గలవు. ఇవన్నియును సుందరమైన శిల్పాలు. కాని యిప్పుడు శిథిలావస్థలో నున్నవి. అందులో ఘనపురము దేవాలయాలు కొన్ని నెలలలోనే రూపుమాసిపోగలప్రమాదము కనుపించుచున్నది. వీని భద్రత విషయమై రాష్ట్ర ప్రభుత్వము శ్రద్ధతీసికొనుచున్నట్లు కనపడదు. ఇతర రాష్ట్రాలవలె గాక, మనరాష్ట్రానికి ఈ ఉద్దేశముతో నెలకొల్పబడిన ఒక ప్రత్యేక ప్రభుత్వశాఖ కలదు. అయినప్పటికీ, ఇక్కడి ప్రాచీన నిర్మాణాలను భద్రపరచుటకు యే విధమైన చర్యలు తీసికొనుచున్నట్లు కనపడదు.

ఈశాఖకు ప్రభుత్వము ఈ పనుల నిర్వహణ కొరకై తగినంత డబ్బును యిచ్చుటలేదని తెలియుచున్నది. వేల రూపాయలు ప్రతినెలకు పరివారము మీద ఖర్చు చేయుచు, ఒక ప్రత్యేక శాఖను పోషించుట జరుగుచున్నది. కాని ఈ నిర్మాణాలను రక్షించి భద్రపరచుట కొరకై కావలసిన సాంకేతిక పరివారము గాని, అవసరమైన ఖర్చులకు కావలసిన డబ్బు గాని ఈశాఖకు సమకూర్చబడినట్లు కనపడదు. ఇది చాల శోచనీయమైన సంగతి.

జిల్లాలలో కొన్నిప్రదేశాలయందు, కొందరు వ్యక్తులవద్ద చారిత్రక ప్రాధాన్యము గల పురావస్తువులు కలవు. వీనిని సేకరించి హైద్రాబాద్ మ్యూజియంలో చేర్చు విషయమై యే విధమైన ప్రయత్నాలు జరుగుచున్నట్లు కనపడదు. కొంతకాలము ఇట్లే జరిగినచో యీ పురావస్తువులు శాశ్వతముగా మాయము కాగల ప్రమాదము కలదు. ఇప్పటివరకే ఇందులో చాలమట్టుకు అంతర్ధానమైనవను అనుమానము కలుగుచున్నది. ప్రభుత్వము ఈ విషయమై ప్రదర్శించుచున్న నిర్లక్ష్యము మిక్కిలి విచారకరము.

ప్రాచీన అవశేషాలనుత్రవ్వినప్పుడు ముఖ్యమైన సంగతులు కొన్నిబైటపడుచున్నట్లు ఢిల్లీలో జరిగిన సమావేశమందు వెల్లడిచేయబడినది. హైద్రాబాద్ రాష్ట్రమున క్రీస్తుకు పూర్వము నాటి మహానగరాలు ఎన్నియో కలవు. ఇప్పటివరకు కొండాపురము మరియు ఫణిగిరిలో కొన్ని ముఖ్యవిశేషాలు బయలుపడినవి. ఇవన్నియును పోలీసు చర్యకు పూర్వము జరిగిన పనులే. పోలీసుచర్య తరువాత యీ త్రవ్వకాల విషయమై యేమాత్రము శ్రద్ధతీసికొనినట్లు కనపడదు. ప్రస్తుత ముఖ్యమంత్రి గారికి చరిత్ర,సంస్కృతులమీద ప్రేమగలదని చెప్పబడుచున్నది. వారొకటి రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రి కాక పూర్వము విద్యామంత్రిగా పనిచేసి, యీ శాఖను పరిపాలించి యుండిరి. కాని యేకారణముననో వారు విద్యా మంత్రిగా నున్నప్పుడు గాని, తరువాత ముఖ్యమంత్రి పదం నలంకరించినప్పుడు గాని ఈ ప్రాచీన అవశేషాల రక్షణ విషయము, త్రవ్వకాల విషయము, ఇందుకు సంబంధించిన పుస్తకాల ప్రకటన విషయములపై శ్రద్ధ వహించినట్లు కనపడదు. హైద్రాబాద్ రాష్ట్రమున మన భారతదేశచరిత్రకు ఉపయుక్తమైన అనేక విషయాలు అజ్ఞాత కాలమును గూర్చిన విషయాలు సరిగా పనిచేసినచో వెల్లడికాగల అవకాశము కలదు. ఈ విషయమై మౌలానా ఆజాద్ గారు సూచించినట్లు ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధను తీసికొనుట అవసరము.

సౌదీఅరేబియాలో భారత ప్రధానికి ఘనస్వాగతం

అరబ్ ప్రజల ఆతిథ్యం తన్మయుణ్ణి చేసినదని నెహ్రూ వివరణ

రియాద్, (సౌదీ అరేబియా) సెప్టెంబర్ 25

నెహ్రూకు ఇక్కడ ఘనమైన స్వాగతమివ్వబడినది. ఇట్టి స్వాగతం ఇంతకుక్రితం ఏ కొద్దిమందికో ఇవ్వడిలుఉండెను.

రియాద్‌లో దిగుటకు ముందుగా తహరాన్ విమానాశ్రయంలోనెహ్రూ విమానం ఆగినప్పుడు వేలకొద్ది సౌదీ అరేబియన్‌లు దీర్ఘ కాలంగాచేచి ఉండి స్వాగతమిచ్చారు. నెహ్రూ విమానంనిగి క్రింద అడుగుపెట్టగానే ప్రజలు అత్యుత్సాహంతో కరతాళధ్వనులతో నినాదాలతో చేశారు. ఈ తూర్పు రాష్ట్రంపు షేక్ నెహ్రూకు స్వాగతం ఇవ్వడంలో నాయకత్వం వహించినాడు.

ఈ విమానాశ్రయంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొన్న పిదప భారత ప్రధాని రియాద్‌కు బయలుదేరాడు. ఇక్కడ నెహ్రూ రాకకై కాహిరాకన్నా ఎక్కువసంఖ్యాప్రజ ఉత్సాహంతో వేచిఉన్నది. సౌదీ అరేబియా యువరాజు ఎమిర్ ఫైసల్ తమ దేశ లాంఛనాలను సాంప్రదాయాల అనుసరించి నెహ్రూను ఆహ్వానించారు. వీరే ఈదేశపు ప్రధాని కూడా- ప్రజలు శాంతిమాత్ర నెహ్రూ కలకాలం జీవించాలి, ఇండియా సౌదీ అరేబియా స్నేహం వర్ధిల్లాలి అనే నినాదాలతో ఎక్కువలు పిక్కటిల్లచేశారు. సైనిక దళాలు నెహ్రూకు గట్ల గౌరవ సూచకంగా 21 తుపాకుల కాల్చినవి.

ప్రధాని నెహ్రూ తమకు స్వాగతం చెప్పడానికి వచ్చిన ప్రజల ఉద్దేశించి చరిత్రాత్మకమైన మీదేశానికి శాంతి యాత్రికునిగా వచ్చినానని ప్రసిద్ధిగన్న మీ ఆతిథ్యం సుహృద్భావం తమను తన్మయుణ్ణి చేస్తున్నదని అన్నారు. విమానాశ్రయంనుండి పట్టణం వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రజలు బారులు తీర్చి నిలచారు, వీధులన్నీ ప్రత్యేకంగా అలంకరింపబడినవి. సౌదీ అరేబియా భారత దేశ పతాకాలు వీధులందు రెప రెపలాడుతుండగా ఓపెన్ కారులో ప్రజల హర్షధ్వానాల అందుకొంటూ నెహ్రూ తమ బసకు వచ్చారు.

పశ్చిమ బెంగాల్ మంత్రుల భంగపాటు

పోలీసు శకటాలలో ఆఫీసులకు వచ్చారట

కలకత్తా, సెప్టెంబర్ 25

ప్రభుత్వ సెక్రటేరియట్‌కు పశ్చిమబెంగాల్ మంత్రులను చేరవేయడానికి పోలీసు వైర్‌లెస్ శకటాలు సాయపడవలసివచ్చింది!

నేడు కలకత్తాలో జరిగిన జనరల్ సమ్మె నిర్వాహకులు రోడ్లమీద పైకేటు కార్లను తిరగనివ్వలేదు.

వారి పికెటింగ్ లేకుండా రోడ్ల మీద తిరిగిన శకటాలు అంబులెన్స్, అగ్నినిర్వాపక,తంతిశాలా పోలీసు శకటాలు.

'డాక్టర్' అనిగాని, 'డాక్టర్' అనిగాని ప్లాకార్డులు పెట్టుకొని వెళ్ళిన శకటాలను కూడా సమ్మెదార్లు పోనిచ్చారు.

జిల్లాబోర్డుచే రు. 15 వేల విరాళం

వరంగల్‌లో కళాశాలస్థాపనకు

వరంగల్, సెప్టెం 25

వరంగల్ జిల్లాబోర్డు ఆయుర్వేద కళాశాల స్థాపనకై రు. 15వేల విరాళాన్ని ఇచ్చినందుకు తెలంగాణా ఆయుర్వేద వైద్యమండలి అధ్యక్షులు అభినందించారు.

కళాశాల నిధికి ప్రజలు ఉదారంగా విరాళాలను ఇవ్వాలని ప్రభుత్వం అన్నుడే మందుకు రాగలదని అన్నారు.

వనపర్తిలో సాంఘిక వారం

హైద్రాబాద్, సెప్టెం 25

వనపర్తిలో పంచవర్ష ప్రణాళికా వారోత్సవానంతరం యీనెల 7నుండి 9వ తేదీ వరకు మూడు దినాలపాటు సాంఘిక సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక విషయాలపై ఉపన్యాసాలు జరిగాయి.

ఈ సారస్వత కార్యక్రమాలు వనపర్తి హైస్కూలులో ఏర్పాటయ్యాయి.

మొదటి రోజున హైద్రాబాద్‌లోని ప్రభుత్వ మహిళా కళాశాల లెక్చరర్ శ్రీమతి నాయని కృష్ణకుమారిగారు ఖండ కావ్యాలమీద ప్రసంగించారు. సభకు వనపర్తి మాధ్యమిక బాలికా పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సుగుణాదేవి అధ్యక్షత వహించారు.

తర్వాత కొత్తకోటలో పంచవర్ష ప్రణాళిక ప్రచారాన్ని ఉద్దేశించి శ్రీ ముత్యాలరెడ్డిగారొక బహిరంగ సభ ఆనాడు ఏర్పాటు చేశారు.

మరునాడు నికింద్రాబాద్ మహబూబ్‌నగర్ కళాశాల ఆంధ్రోపన్యాసకుడు శ్రీ సి. నారాయణరెడ్డి కావ్యము - కావ్యవస్తువు అను విషయంపై ప్రసంగించి తాము రచించిన కొన్ని ఘట్టాలను చదివారు. సభకు మున్సిపల్ చైర్మన్ శ్రీ వి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

9వ తేదీన మెడికల్ శాఖవారి ఆధ్వర్యాన హరిజనవాడ సాంఘిక సేవా కార్యక్రమంనిర్వహింపబడింది, ఆనాడే గొప్ప దోరేగింపుకూడా జరిగింది. మీమ్మట హైస్కూలులో శ్రీ వి. నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో తూనికలు కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మణరావు, ప్లీడర్ శ్రీ వి. రామచంద్రారెడ్డి, 9వ తరగతి విద్యార్థి శ్రీ వి. రామచంద్రారెడ్డి, ప్రఖ్యాత చరిత్ర పరిశోధకులు శ్రీఆదిరాజా వీరభద్రరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయాంధ్రోపన్యాసకులు శ్రీదివాకర్ల వెంకటావధానిగార్లు ఉపన్యసించారు.

పిమ్మట వక్తృత్వ పోటీల్లో గెలిచిన వారికి బహుమతి ప్రదానం జరిగింది. పంచవర్షప్రణాళిక ప్రచారంలో మూడేన సాంస్కృతిక కార్యక్రమాలు కూడ జరిగాయి.

'రైతు రామాయణం'

కావ్యగాన సభ

హైద్రాబాద్, సెప్టెం 25

వ్యవసాయ శాస్త్రానికి కావ్యత్వాన్ని సాధించి తాము అపూర్వంగా రచించిన 'రైతు రామాయణం' లోని కొన్ని ఘట్టాలను పండిత కవి శ్రీ బానమూడులై జగన్నాథాచార్యులుగారు ఆదివారంనాటి సాయంత్రం శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగిన కావ్యగాన సభలో పఠించారు. రైతు రామాయణం రసకావ్యంగా కన్న ఎక్కువ సాంకేతిక (టెక్నికల్) కావ్యంగా సహృదయుల నాకర్షించింది. కావ్యంలో రచయత పుంఖాను పుంఖాలుగా తెనుగు పదాలను, తెలంగాణ మాండలికాలను, కొన్ని చోట్ల వ్యావహారిక ప్రయోగాలనుపేని, యీనాడు రాజకీయ సమస్యగా మాత్రమే సాధారణ ప్రజలకు కనిపించే రైతుల వ్యవహారాలమీద 2400 పద్యాల బృహద్గ్రంథం రచించడం నిజంగా విశేషం.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ పల్లా దుర్గయ్యగారు కవిని విపులంగా పరిచయంచేశారు.

గ్రంథాలయం తరఫున కవిగారిని దువ్వలువతో సత్కరించారు.

(మూ. వి)

నెహ్రూ రియాధ్ చేరిక

కైరో, సెప్టెం 25

భారత ప్రధాని పండిత నెహ్రూ తన బృందంతోపాటు నిన్న సాయంత్రం 19-40 లకు రియాధ్ చేరినట్లు తెలిసింది.

లేఖావళి :- అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు పుట్టుపూర్వోత్తరాలు

ఆర్యా,

20-9-55నాటి గోలకొండ పత్రికలో అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు నిర్మాణాన్నిగూర్చి ఆంధ్ర ప్రజలకు ఉండే అభిప్రాయాలనూ అనుమానాలనూ సందర్భములో శ్రీ ఎ. శ. మూర్తిగారు కొంత ముదుసుపాకము లోనైనప్పటికీ సత్యాంశాలనే వెల్లడించినారు. అందలిఅనుమానాలు అపోహాద్యము సారథులమని బాహాటంగా పత్రికల్లో కాకా ఊదించుకుంటూన్న వారే ఈదినం కాకపోయినా రేపైనా తీరుస్తారని ఆశిస్తూ పై అఖిలాంధ్రపరిషత్తు పుట్టుపూర్వోత్తరాలకు సంబంధించిన విషయాలను పాఠకుల కందజేస్తున్నాను.

అసలు ఈ అఖిలాంధ్ర పరిషత్తు నినాదం పోయిన ఉగాదినాడు మన ముఖ్యామాత్యులకు గాని క. శాసీపతి గారికిగాని కలిగింది కాదు. దానికు చాల గ్రంథ ముంది. 1949 సెప్టెంబరులో చెళ్ళపిళ్ళవారి సన్మాన సభ విజయవాడలో జరిగినపుడు తెలంగాణాసుండి కొందరు భాషా సేవకులు వెళ్ళి పాల్గొన్నారు. ఆ సమయంలో అఖిలాంధ్ర భాగాల నుండీ వచ్చిన రచయితలనూ పండితులనూ ఒకచోట సమావేశపరచి ఒకరి నొకరు పరిచయం చేసుకునే అవకాశాన్ని మొట్టమొదటిసారి ఆంధ్ర సారస్వత పరిషత్తు కల్పించింది. ఆ సమావేశంలో పాల్గొన్న రచయితలందరి గ్రూపుఫోటో తీసుకోబడింది. ఆ యిష్టాగోష్ఠిలో పాల్గొన్నవారు కొన్ని విషయాలు చర్చించిరి అందరు రచయితలూ ఒక్కచోట కలిసేటట్లుగా అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తును నిర్మించుకోవలెననీ, దానికొకరూపం మంచిర్యాలలో జరగబోయే పరిషత్తు వార్షికోత్సవాలలో ఏర్పరచవలెననీ అలోచనలు చేయబడినాయి. 1950 ఫిబ్రవరిలో మంచిర్యాల పరిషత్తు సభలు అఖిలాంధ్ర రచయితలతో జరిగినప్పటికీ విజయవాడ సమావేశంలో పాల్గొని ఈ విషయంలో ఉత్సాహాన్ని కనబరచినవారు లానందమన ఆప్రయత్నం అంతటిలో విరమించబడింది. ఇదీ అసలు సంగతి. అప్పటికి తె. ర. సంఘము జన్మించలేదు. శ్రీక. కా. పతి ఘనసాయకుడు కాలేదు, ఈఉద్యమం మీద మంత్రి వర్యులదృష్టి పారలేదు.

తరువాత రెండు సంవత్సరాల కాలం దొర్లిపోయింది. 1952 సంవత్సరంలో భారత ప్రభుత్వం త్వరలోనే జాతీయ సాహిత్య పరిషత్తును నిర్మించదలచినట్లు ప్రకటించింది. ఈ ప్రకటన తెలువడ్డమే తరువాయిగా అజాతీయ సాహిత్య పరిషత్తులో తెలుగు భాషా ప్రతినిధిగా ప్రభుత్వం ఎవరిని తీసుకుంటుందో ఏం కొంపముంచుతుందో అని అదుర్దాతో దేవగుప్తాపు విశ్వేశ్వరరావుగారు పత్రికా ప్రకటనలుచేసి విరివిగా కరపత్రాలువేసి, చాలా ఆందోళన చేసినాడు. కాని అప్పుడూ ఈ విషయంలో ఎవరూ శ్రద్ధ తీసుకోలేదు.

1953 జనవరిలో ఆలంపురంలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు వార్షికోత్సవాల సందర్భంలో అఖిలాంధ్ర రచయితల సమావేశం ఏర్పాటు చేయబడింది. 11-1-'53 నాటి "ఆంధ్ర పత్రిక" ప్రత్యేక సంచికలో శ్రీ పుల్లంపల్లి సోమశేఖర శర్మగారు "విశాలాంధ్రావని కంతకూ ఒక కేంద్ర సాహిత్య పరిషత్తు సంస్థాపనకు తెలుగు భాషాభిమానులూ,కవులూ,రచయితలూ అందరూ కూడుకోవాలి" అని వ్రాశారు. సమగ్రాంధ్ర దేశ ప్రతినిధులుగా పాల్గొన్న అందరు రచయితలూ అప్పుడు సమావేశమై దీర్ఘచర్చలు జరిపి చివరకు "ఆంధ్ర కళాపరిషత్తు" అనే పేరుతో ఒక విశాల సంస్థను ఏర్పరచుకొని క్రింది కార్యవర్గాన్ని కూడా ఎన్నుకొన్నారు-

శ్రీ శ్రీ (అధ్యక్షుడు) పుట్టపర్తి, దాశరథి (ఉపాధ్యక్షులు) పట్టికోట ఆళ్వార్ స్వామి (ప్రధాన కార్యదర్శి) కుప్పిలి వెంకట్రామయ్య, శాకాచార్య, యస్-వి- కృష్ణమూర్తి (సహాయ కార్యదర్శులు) పురిపండా, పాలగుమ్మి, అవసరాల, త్రియాగ, పందిరి,నండూరి, నిశ్శాణి, సోమంచి, రమణారెడ్డి, కాటకొండ నరసింహారెడ్డి, మేడూరు వెంకట సుబ్బయ్య, సోమసుందర్, కె.వి- భూపాలరావు, ఇల్లిందల సరస్వతీదేవి,పులిజాలపాటి మంతరావు, దేవులపల్లి రామానుజరావు (కార్యవర్గ సభ్యులు).

ఈ విధంగా సర్కారు, రాయలసీమ, తెలంగాణా భాగాలలోని పేరు మోసిన రచయితలతో ఈఅఖిలాంధ్ర సంస్థ ఏర్పడింది. ఇందులో తె-ర- సంఘ నాయకులంతా కాస్త్యత గల పదపులకు ఎన్నుకోబడడం ముఖ్యంగా గమనించ తగ్గ విషయం. ఈ సంస్థకు సలహా సంఘంగా శ్రీ గిడుగు సీతాపతి, శివశంకర స్వాములు, శ్రీపుల్లంపల్లిసోమశేఖర శర్మా, శ్రీఆదిరాజా వీరభద్రరావూ, శ్రీగొర్రెపాటి వెంకట సుబ్బయ్యా వంటి అతిరథ మహారథులు ఎన్నుకోబడినారు. ప్రధాన కార్యాలయం హైద్రాబాదులోనే ఉండవలెనన్నారు. అంతా బాగుందంటే బాగుందన్నారు- తెలుగు పత్రికలన్నీ మెచ్చుకుంటూ సంపాదకీయాలు కూడా వ్రాసినవి ఆ సమయానికి లేని కార్యవర్గ సభ్యులందరి ఆమోదాలను వ్రాసి తెప్పించుకోవడంకూడా జరిగి పోయింది. ఆ తరువాత...(?)...అంతా గప్చిప్!

"ఆంధ్ర కళాపరిషత్తు ఏర్పడి మూసముద్రాదీక్షతో ఏడాదికాలము జరిగిపోయిన తరువాత భారతప్రభుత్వం సాహిత్య అకాడమీని స్థాపించి ప్రతి ప్రాంతీయభాషకూ ఒక సలహా సంఘాన్ని నియమించింది- ఉమ్మడి మద్రాసు - హైద్రాబాదు రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రతించి కేంద్రప్రభుత్వం మనతెలుగు భాషకు పింగళి లక్ష్మీకాంతం, కాళీపట్నం అనంత కృష్ణశర్మ, విశ్వనాథ సత్యనారాయణ, గిడుగుసీతాపతి, రాయప్రోలు సుబ్బారావు, కోలవెన్ను రామకోటేశ్వరరావుగార్లను సలహా సంఘ సభ్యులుగా తీసుకున్నది- ఈ సంఘంబాధ్యతతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది- ఈ పదేండ్ల కాలములో తెలుగులో వచ్చిన రెండు ఉత్తమ గ్రంథాలకు 5,000 రు.ల చొప్పున బహుమానాలకు సిఫారసు చేసి ఒక దానికి యిప్పించింది, రెండవ దానికి యిప్పించబోతున్నది- ప్రభుత్వ ప్రణాళిక ప్రకారము ఉత్తమమైన తెలుగు గ్రంథాలను నిర్ణయించి వాటిని యితర భాషలలోకి యితర భాషలలోని వాటిని తెలుగులోకి పరివర్తన చేయించడానికి తగిన చర్య తీసుకొన్నది- ఇట్లా తెలుగు భాషకు సంబంధించినంత వరకూ ఈ సలహా సంఘమే అన్నిటినీ నిర్వహిస్తూ అందరికీ ఆమోదయోగ్యంగా తెలుగు భాషకు తగిన ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నది- కేంద్రసాహిత్య అకాడమీ వారు గూడా ఈ సలహా సంఘాన్నే గాక ఆంధ్రదేశంలో భాషాసేవచేస్తున్న యితర సంస్థల అభిప్రాయాలను కూడా అవసరము వచ్చినపుడు తీసుకుంటున్నారు.

మళ్ళీ దేవగుప్తాపు విశ్వేశ్వరరావుగారు, విశ్వనాథవారిని రంగమెక్కించి ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పరచి ఏలూరులో అఖిలాంధ్ర రచయితల సమావేశాన్ని జరుపబోతున్నామని హడావుడి చేసినారు- అందుకోసం నడూరు రామకృష్ణమాచార్యులుగారు చాలాపాటుబడినారు- అయితే, ఈ హడావుడిలోని పరమార్థాన్ని ఎవరివల్ల తెలుసుకున్నారోగాని విశ్వనాథవారు చప్పున, ముఖారం వహించడంతో ఆ ప్రయత్నం సగంలోనే ఆగిపోయింది.

ఆంధ్ర ఎన్నికలతరువాత 'ఆంధ్ర రాష్ట్రానికి' శ్రీ కెలవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రిఅవుతూనే వారికి వారి ప్రభుత్వానికీ దమ్మా-యాయించే ఒక సాహిత్యసంస్థ అవసరమనేవిషయాన్ని గ్రహించుకొన్నారు. ఈ మహారహస్యాన్ని అంతరంగికుల చెవిలోపేయడంకూడా జరిగింది. 1955 జూన్ నెలలో ఏలూరులోజరిగిన మండల సారస్వత సభలను ప్రారంభిస్తూ జువ్వాడి లక్ష్మణయ్యనాయుడుగారు తాను గోపాలరెడ్డిగారితో మాట్లాడినసంగతి ప్రస్తావించి "ప్రభుత్వ కార్యకలాపాలను పాటలు, మాటలు, గేయాలద్వారా ప్రచారం చేయడానికి అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తును నిర్మించుకుంటే ప్రభుత్వం తప్పకుండా సాయంచేస్తుంది." అని ఆంధ్ర ముఖ్యమంత్రి గట్టిగాచెప్పినట్లు వెల్లడించినారు. ఈవిషయం 8-6-55 నాటి ఆంధ్రపత్రికలో ప్రకటితమయినది. శ్రీ గోపాలరెడ్డి ఆదేశించినప్పటికీ ఏలూరు సభలోగాని తరువాతగాని ఈవిషయంలోఎవ్వరూ ఉత్సాహాన్ని ప్రదర్శించలేదు. ఇంకకూ తామే అధ్యక్షులుగా తమకు అంగరక్షకుడైన రంగాజీ అంతరంగికుడు మోటూరు నర్సింహారాయణగారు కార్యదర్శిగా ఏర్పాటుచేసుకున్న తెలుగు భాషాసమితి ఉండనే ఉండగదా! అందులో శ్రీ గిడుగు సీతాపతీ, శ్రీ పుల్లంపల్లి సోమసుందర శర్మగార్లవంటి పెద్దలున్నారు గదా! దానికే అఖిలాంధ్రసమితిగా ఎందుకు రూపొందించుకోకూడదు? అటు సాహిత్య అకాడమీవారిసలహా సంఘాన్నీ కాదని ఇటు తెలుగు భాషా సమితినీకాదని వేరే అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు కావాలని శ్రీ గోపాలరెడ్డి గారంటున్నారంటే జువ్వాడి లక్ష్మయ్య నాయుడుగారు బయటపెట్టినట్లు అబ్బంగా శ్రీవారి కాకాడోది వారి నాయకత్వాన్ని అవలంబించి వారి ఆదేశాన్ని అమలుపరచడమే పరమ లక్ష్యంగాకల సంస్థ అవసరమైఉన్న దన్న విషయం స్పష్టమౌతున్నది.

ఇంతలో ఫజలీ కమీషన్ నివేదిక ప్రకటింపడమూ ఆంధ్ర తెలంగాణా వివాదము చెలరేగడమూ జరిగిపోయి, అధిష్ఠానవర్గంవారి దౌర్బల్యం వల్ల రెండుప్రాంతాలూకలిసిన "ఆంధ్రప్రదేశ్" అవతరణ స్థిరపడిపోయింది. అంతవరకూ విశాలాంధ్రోద్యమానికి చేయిమైళ్ళదూరంలో ఉన్న బూర్గుల రామకృష్ణారావు పంతులుగారు సమయాన్నిగుర్తించి తెల్లవారేలోగా విశాలాంధ్రాన్ని సాధించియిచ్చినారు. ముఖ్యమంత్రి అయి నాలుగేండ్లుగడిచినా తెలుగువారికి గట్టిగా చెప్పుకోతగ్గ ఒక్కమేలూచేయక తెలంగాణా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినా తమరి నాయకత్వాన్ని తెలుగదేశపజనం కల్పించినారు. ప్రభుత్వ సమాచార శాఖను పూర్తిగాయిందువైకేంద్రీకరించినారు. శ్రీ క- కా. పతి రాజ మంత్రి మొదలైన స్థలాల్లో వాయించిన డప్పా అందరికీ తెలిసినదే- రాజకీయ రంగంలో పోగొట్టుకున్న పరపతిని సాహిత్య సంస్థల ద్వారా పునరుద్ధరించుకోవచ్చునని సత్యాన్ని మన ముఖ్యమంత్రిగారు కూడా గ్రహించినారు. ఇందుకోసం అఖిలాంధ్ర పరిషత్తు స్థాపన అత్యావశ్యకమైంది. తత్ఫలితంగా పోయిన ఉగాది గోష్ఠిలో శ్రీరామకృష్ణారావు పంతులుగారూ వారి పరమకింకరుడు శ్రీ. క. కా. పతి తమ సహా మంత్రాన్ని పునశ్చరణ చేసినారు. అయితే, ఈ రహస్యాన్ని వెంటనే పసిగట్టిన గోలకొండ, విశాలాంధ్ర, అభ్యుదయ, తెలుగు దేశం పత్రికలు వెంటనే కలుగజేసుకొని ఈ ఉద్యమాన్ని మంత్రులూ, వారి అను

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

గురువారం, సెప్టెంబరు 27

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-01 (తె-వా), 7-15 కార్యక్రమ వివరణ, ఎ. కె. కమలమ్మగారి 7-45 (క-వా), 8-00 (ఆం- వా), 8-15 (హిం-వా), 8-30 మాధవరావ్ పోత్ దార్, ఖయాల్ దేశ్ విలంబిత్ (విలోలా) 8-45 ఎమ్. ఆర్. సత్యనారాయణ : భజన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఖయాల్ (భ), 12-50 (మ-వా), 1-00 స్త్రీ సంసార్ 1.45 కేదారు (భ), 1-50 (తె- వా), 2-00 ప్రసార సమాప్తి.

5-45 పాఠశాలలకు 'నేత్రప్రధాన నైతే' గోష్ఠి, ప్రపంచ సాహిత్యము : డాన్‌క్విక్సోట్ ప్రసంగము 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ఎ. ఎమ్. రాజా (భ), 5-40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీత పాఠం 6-00 ఖయాల్ 6-15 రామారామ్ పాఠర్ : భజ్లా జబ్‌కాల్ 6-30 గ్రామసీమలోయ పాలి ముచ్చటలు బొద్దుకుపోవనికలు: ఆకుపాలి ప్రసంగము గీతావళి (భ) శిశోమణి రామాయణ పఠనము మూడుమంటి జాతర ధరలు, వాతావరణము 7-00 (తె-వా), 7-15 గాత్ర సీ మరంగుల రాట్నం హైదరాబాద్ పరిసరములు : గోల్కొండ ప్రసంగము గొల్లభామ, గొల్లబాలు (భ) మీ కు తెలుసునా? 7-30 నడుస్తూన్న చరిత్ర సమీక్ష ఎస్. నరోత్తమరెడ్డి, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-50 గాత్ర సంగీతము 8-30 ప్రసార్ గీత్ (ఎ. భ) 9-00 ఆం- వా, 9-15 (ఉ. వా), 9-30 యాంత్రిక పురోగమనము: తక్షశిల రూపకము 9-50 పి. కు ప్పుస్వామి : వయోలిన్ 10-00 ఆంధ్రోని మాత్యూస్: వయోలిన్ 10-15 ఖయాల్ 10-30 *ప్రసార సమాప్తి.

ధాన్య, విత్తనముల వ్యాపారస్తుల సంస్థ

ఆంధ్రప్రదేశ్ సంస్థగా పేరులో మార్పు తెచ్చుటకు నిర్ణయం

హైదరాబాద్, సెప్టెం 25

నవంబర్ మొదటి తేదీనుండి హైదరాబాద్ ధాన్యము మరియు విత్తనాల వ్యాపారస్తుల అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ధాన్యం మరియు విత్తనాల వ్యాపారస్తుల అసోసియేషన్‌గా వ్యవహరింపబడగలదు.

హైదరాబాద్ ఆయిల్ అండ్ సీడ్స్ ఎక్స్‌ఛేంజి లిమిటెడ్ ట్రేడింగ్ హాలులో ఈ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం 32వ తేదీన జరిగినప్పుడు ఈ నిర్ణయం తీసుకొనబడినది- సమావేశానికి భగవాన్ దాస్ అగర్వాల్ అధ్యక్షత వహించారు. గౌరవ కార్యదర్శి కొత్తూరు సీతయ్యగుప్త వార్షిక నివేదికను చదివి వినిపించారు- శ్రీ గుప్త వర్తకుల ప్రజాస్వామ్యం అంటే ఏమిటో గ్రహించి తమ బాధ్యతల గుర్తెరుగాలని జాతి సంక్షేమానికి వర్తకుల సహకారం చాలా అవసరమని కోరారు.

ఇంకా ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులసంఖ్య 20 నుండి 26కు హెచ్చించుటకూ నిర్ణయం తీసుకొనబడినది- భగవాన్ దాస్ అగర్వాల్ తిరిగి అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికయినారు- మిగతా కార్యవర్గం ఇది కల్వాసూర్యనారాయణ, పోఖర్ మల్‌గుప్త, ఉపాధ్యక్షులు కొత్తూరు సీతయ్యగుప్త గౌరవకార్యదర్శి, భీమ్ సేఠ్ శంకర్ గౌరవకార్యదర్శి, కొంజెట్టి మల్లయ్య కోశాధికారి- అసోసియేషన్ సభ్యులలో ఏమైనా వివాదాలు బయలు దేరలిన పరిష్కరించుటకు ఒక పంచాయతీ కమిటీకూడా స్థాపింపబడింది- గంజ్ ప్రాంతాన్ని అభివృద్ధి పరచుటకు విస్తరించుటకు గాను ప్లానులు తయారు చేయడానికి అయిదుగురు సభ్యులతో ప్లానింగ్ కమిటీ ఒకటి ఏర్పరచబడినది- అసోసియేషన్‌కై స్వంత బిల్డింగు నొకటి సమకూర్చాలని సమావేశంలో నిర్ణయించబడినది.

వర్తకులు వస్త్రాన్ని దాచకుండా ఉత్తర్వులు

ఎక్సైజువన్ను హెచ్చింపుదృష్ట్యా కేంద్రప్రభుత్వ చర్య

న్యూఢిల్లీ, సెప్టెం 25

ఒకనెలలో ఉత్పత్తి అయ్యే సాధారణ ఉత్పత్తికిమించి వస్త్రపు బిల్లులు వస్త్రాన్ని నిల్వ ఉంచుకోరాదనీ, ఇక వస్త్ర వ్యాపారస్తులైతే గతఆరు నెలలలో ఉన్న సాధారణ వస్త్రం లెక్కనుబట్టి మూడునెలల నిల్వకు మించి స్టాకు చేయరాదనీ భారత ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. టోకువ్యాపారస్తుల విషయంలో రవాణాలో ఉన్న వస్త్రం కూడా లెక్కకు తీసుకోబడుతుంది కాబట్టియీమూడు నెలల స్టాకు గడువు అవసరమనే భావించబడుతున్నది.

పశ్చిమ బెంగాల్‌లో దసరా పండుగలప్పుడు వస్త్రం కొనుటకు అధికంగా ఉంటుంది. అందుకని పశ్చిమ బెంగాల్ మిల్లులలో ఉత్పత్తి అయ్యే వస్త్రం ఒక నెలసరి స్టాకు కన్న ఎక్కువ ఉండుకోరాదని ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి.

ఎక్సైజు పన్ను పెంపుదలవల్ల వస్త్రవ్యాపారస్తులు వస్త్రాన్ని దాచివేసే లేనపోని కరవు సృష్టింపడానికి వీలులేకుండా యీ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

నాగపూర్‌లో హైకోర్టు బెంచి

స్థాపన అవసరమని న్యాయవాదుల అభ్యర్థన

నాగపూర్, సెప్టెం 25

నాగపూర్ జిల్లా న్యాయవాదుల సంఘ అత్యవసర సమావేశంలో నాగపూర్‌లో హైకోర్టుబెంచిస్థాపించే విషయమై బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెలువరించిన అభిప్రాయానికి ఆక్షేపణ తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదింపబడినది- ఈ సమావేశానికి న్యాయవాదుల సంఘ అధ్యక్షులు కె-కె- కాపూర్ అధ్యక్షత వహించారు- విస్తృతబొంబాయి రాష్ట్రంలోని ఈ భాగానికి చెందినవారు ప్రతి విన్న పెద్ద వివాదానికి బొంబాయికి వెళ్ళవలసిన అవసరం లేకుండా నాగపూర్‌లో హైకోర్టు బెంచి ఏర్పరచడం అవసరమని ఈ తీర్మానంలో వివరింపబడినది.

నాగపూర్ హైకోర్టు న్యాయవాద సంఘ ప్రతినిధివర్గం ఒకటి ఈ నెల 29వ తేదీనబొంబాయి ముఖ్యమంత్రి మొరార్జీదేశాయిని కలసి నాగపూర్‌లో హైకోర్టు బెంచి ఉండాల్సిన అవసరమును వివరింపగలదు- ఈ ప్రతినిధివర్గానికి డి-ఆర్- జుంగళమూర్తి నాయకత్వం వహిస్తాడు- ఇది బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎమ్ సి. ఛగ్లాను 30వ తేదీన కలుపగలదు

చాత్తాద వైష్ణవ సమావేశము

హైదరాబాద్, సెప్టెం 25

24-9-56 తేదీ గోలకొండ పత్రికలో ఈసమావేశమునుగురించి ప్రచురింపబడిన వార్తలో శ్రీనెల్లూరి రామమూర్తి, అధ్యక్షులు శ్రీ సుదర్శనం నరసింహస్వామి కార్యదర్శి గార్ల రాజీనామా ఏకగ్రీవంగా ఆమోదించిరని చదువ గలరు- పై ఇరువురి రాజీనామాలు అంగీకరించబడి నూతన కార్యవర్గము నవదరు 24వతేదీ పత్రికలో ప్రకటితమైన విధముగా ఎన్నుకొనబడినది.

సంఘముయొక్క కార్యాలయ నిర్వాహకులిక్కడ సమావేశ సభ్యుల ఆమోదముతో ఈదినమున చిరునామాకు మార్చనైనది. 4 6-455 ఈసామియా బజారు- చాత్తాద వైష్ణవ (సాత్వాని) సంఘము ఫోన్ నెం. 5790

సంఘ బీదవిద్యార్థులకొరకు విరాళమిచ్చినవారు శ్రీమతి నెల్లూరి వేణు కాయమ్మగారు రు- 50. శ్రీమతి నెల్లూరి పెరిందేవమ్మగారు రు. 10, శ్రీ ఆర్. నారాయణస్వామి గారు రు-5, ఇవి బీదవిద్యార్థి వేతన నిధిలో జమ చేయబడినవి.

ఆంధ్ర అసెంబ్లీ

తుది సమావేశం

కర్నూల్లో సోమవారంనాటి నుండి ప్రారంభమైన వైనం

కర్నూలు, సెప్టెం 25

ఆంధ్ర శాసనసభ తుది సమావేశం నిన్న ప్రారంభమైంది. ముఖ్యమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి ప్రతిపాదించిన ఆంధ్ర వేతనాల సవరణ చట్టం అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లును, విద్యుచ్ఛక్తి శాఖామాత్యుడు శ్రీ లచ్చన్న ప్రతిపాదించిన ఆంధ్ర అత్యవసర వస్తువుల కంట్రోలు, రక్షిత మినింగ్ బిల్లును ఆంధ్ర అసెంబ్లీ నిన్న ఆమోదించింది.

సాయంత్రం మళ్ళీ అసెంబ్లీ సమావేశమైనప్పుడు రిజిస్ట్రేషన్ మంత్రి శ్రీ కా- చంద్రమౌళి భూమి ఎక్సర్సైజ్ మెంట్ బిల్లును ఇంకా పరిశీలించవలసున్నందున ప్రవేశ పెట్టవలసుండే లేదని స్పీకర్ కు తెలిపారు- పిమ్మట అసెంబ్లీ వాయిదా పడింది-

అంతకు మునుపు ఆంధ్రప్రదేశ్ అధికారుల జాబితా, వారి జీతాలు మున్నగునవి తెలపాలంటూ శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రతిపాదించిన తీర్మానాన్ని స్పీకర్ తోసివేశారు- ఆహారధాన్యాలధరల పెరుగుదలను చర్చించాలని కోరుతూ ఆయనే ప్రవేశపెట్టిన మరో తీర్మానం కూడా తోసివేయబడింది.

చెనాకు పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

సభ్యునిగా మీర్ అక్బర్ అలీఖాన్ ప్రయాణం

హైదరాబాద్, సెప్టెంబర్ 25

చైనాకు వెళ్ళుతున్న భారతపార్లమెంటరీ ప్రతినిధివర్గ సభ్యునిగా మీర్‌అక్బర్ అలీఖాన్ ఎం. పి. నేడు కలకత్తాకు బయలు దేరాడు. ఈ పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి లోక్ సభ స్పీకర్ అనంతశయనం అయ్యంగార్ నాయకత్వం వహిస్తున్నారు.

ఈ సందర్భంలో మీర్ అక్బర్ అలీఖాన్ ఒక పత్రికా ప్రకటనను చేస్తూ శతాబ్దుల తరబడిగా ఉభయ దేశాల మధ్యగల సాంస్కృతిక స్నేహ సంబంధాలు ఇవి అనుసరిస్తున్న అంతర్జాతీయ విధానంవల్ల సన్నిహితమైనాయని ఉభయదేశాల ప్రజాశక్తి ప్రసంద శాంతి ప్రియతలకు బలాన్ని చేకూర్చగలదని ఆశిస్తానని పేర్కొన్నారు.

అణుశక్తి సిరాలు

అచ్చువనులలోవిప్లవాత్మకమైన మార్పులు తేగలవట

లూసియానా, సెప్టెం 24

రేడియో ధార్మిక శక్తిగల ఐసోటోపులున్న సిరాలు (చిత్రలేఖనాన కుపయోగించేవి) శాంతియుత కార్యాలకు ఉపయోగించే అణుశక్తి పదార్థాలతో ఇటీవలివి. ఈ అణుశక్తి సిరాలు అచ్చువనులలో (లిథోగ్రఫీ) విప్లవాత్మకమైన మార్పు తీసుకురావచ్చు. ఈసిరాతో తయారు చేయబడిన బొమ్మను మీద (ఎక్స్‌పోజర్) ఫొటోగ్రాఫిక్ ప్రింట్ కాగితంపెట్టినప్పుడు స్వయంవిస్ఫురణం జరగగలదనంత శక్తిమంతంగా ఉంటాయి. ఈసిరానుంచి వెలువడే రేడియోధార్మిక కిరణాలు-

ఇలా జరిగినప్పుడు, ఈకారణంగా తయారయే నకలు అసలుప్రతికి తుదతప్పకుండా ఉంటుంది. మామూలు అచ్చువనివల్ల బొమ్మలలోని ఇన్ని వివరాలు రావడం దాదాపు అసాధ్యమయేటంతగా వుంటుంది. అంతే గాక, అసలు బొమ్మనుంచి వివరాలు ఏమీ పోకుండా ఈవిధంగా వేలకొద్దీ ప్రతులు తయారు చేయవచ్చు.

అమెరికాలోనిలూసియానా రాష్ట్ర విశ్వకళా పరిషత్తులో పనిచేస్తున్న డాక్టర్ హెరీపీలర్ ఈ అణుశక్తి సిరాను తయారు చేసి, దానితో పరీక్షలు జరిపారు.

హైకోర్టుకు సెలవులు

అక్టోబరు 1 నుండి నవంబరు 4 వరకు

హైదరాబాద్, సెప్టెం 25

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుఏర్పాటు దృష్ట్యా బాకీందవలసిన మరమ్మతులు, తేర్పులు, కూర్పులకొరకు హైదరాబాద్ హైకోర్టు అక్టోబరు1నుండి 31 వరకు సెలలోఉంటూ మూసివేయబడుతుంది.

అయినా హైకోర్టు అక్టోబరు4, 5, 8, 9 తేదీల్లోమాత్రం పని చేస్తుంది. 4,5 తేదీల్లో మిగిలిపోయిన కేసులన్నింటిపై తీర్పు యివ్వడం జరుగుతుంది. 7వతారీఖున నగరానికిమూడు దినాల పర్యటనపై సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ శ్రీసుధీరంజన్ దాస్ రానున్నందున 8, 9 తేదీల్లో హైకోర్టు పని చేస్తుంది-

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నవంబరు 5 నుండి పని చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు 15గురు జడ్జీలు ఉంటారుగాని, ప్రస్తుతానికి శ్రీ కోనుబ్బారావుగారు ప్రధాన న్యాయమూర్తిగా 12 మంది జడ్జీలే పని చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఉండే జడ్జీలు వీరు: (ఆంధ్ర వుండి) జస్టిస్ చంద్రారెడ్డి, జస్టిస్ ఉమామహేశ్వరం జస్టిస్ భీమశంకరం, జస్టిస్ సత్యనారాయణరాజు, జస్టిస్ ఎ.డి. కృష్ణారావు (తెలంగాణ నుండి) జస్టిస్ నయ్యద్ కమర్ హుసేన్, జస్టిస్ మనోహర్ ప్రసాద్, జస్టిస్ మహమ్మదు అహమద్ అన్సారీ, జస్టిస్ వి. శ్రీనివాసాచారి, జస్టిస్ ఎన్. కుమారయ్య.

ప్రస్తుత హైదరాబాద్ ఛీఫ్ జస్టిస్ శ్రీపట్టాభి రావు పల్నిట్కర్, జస్టిస్ నయ్యద్ తఫజ్జల్ హుసేన్ బొంబాయి హైకోర్టుకు బదిలీ అవుతారని తెలుస్తున్నది.

అక్టోబరు 6 వ తేదీతో రిటైరు కానున్న జస్టిస్ డా॥ మీర్ నియాజత్ అలీఖాన్, జస్టిస్ విఠలరావు దేశపాండేల విషయంలో ఏమీ నిర్ణయం తీసుకోబడలేదు.

బారిస్టరు శ్రీ కిషన్ రిట్ దరఖాస్తు

రాష్ట్రాల పునర్విభజనబిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి, హైదరాబాద్ రాష్ట్రాన్ని విభజించడానికి భారతప్రభుత్వానికి న్యాయబద్ధమైన రాజ్యాంగబద్ధమైన అధికారం లేనందున రాష్ట్ర విభజన రాజ్యాంగ విరుద్ధమైనందున ఆ విధముగా హైకోర్టు డిక్లరేషన్ చేయాలని నేడు హైకోర్టులో బారిస్టర్ సి. శ్రీకిషన్ రిట్ దరఖాస్తును ప్రవేశపెట్టారు.

ఆంధ్ర బాలానంద సంఘము

హైదరాబాద్, సెప్టెం 25

ఆంధ్ర బాలానంద సంఘ స్థాపకులును, రేడియో అన్నయ్య, అక్కయ్యలుగా ప్రసిద్ధులైన శ్రీ న్యాయపతి రాఘవరావు, శ్రీమతి న్యాయపతి కామేశ్వరమ్మగార్లు, హైదరాబాదులో బాలానంద సంఘమును స్థాపించుచున్నారు. పిల్లల విజ్ఞాన వినోద వికాసములను పెంపొందించుటయే యీసంస్థ ముఖ్య ఆశయము. ప్రారంభోత్సవం అక్టోబరు 17 వ తేదీన జరుగును. 3 నం॥ నుంచి 15 సం॥ ల లోపు బాలబాలికలందరు ఈసంస్థలో సభ్యులుగా చేరవచ్చును. ఉత్సాహవంతులైన పెద్దలు, తలిదండ్రులు సహాయ సభ్యులుగాను, పోషకులుగాను చేరి, తోడ్పడ కోరుతూ వివరములకు ఎన్. కామేశ్వరి, జనరల్ సెక్రటరీ, ఆంధ్ర బాలానంద సంఘం, సి.బి-బి స్పెషల్ క్వార్టర్స్ లింగంపల్లి, హైదరాబాదు అనుగా వ్రాయగలరని కోరుతూ ప్రకటన చేయబడింది.

పంజాబ్ కాల్పులు

అక్రమమని దర్యాప్తుచేసిన ఖన్నా వివరణ

చండీఘర్, సెప్టెం 25

గత మే 29వతేదీన కల్కా-రైల్వే స్టేషన్ వద్ద రైల్వేకార్మికులపై జరిగిన పోలీసు కాల్పుల విచారణకు పంజాబ్ ప్రభుత్వం నియమించిన జుడీషియల్ కమీషనర్ శ్రీ హంస రాజ్ ఖన్నా మొదటిసారి కాల్పులు సక్రమంగా నిర్వహించబడకున్నా వాటికిఅవసరం ఉన్నదనీ, రెండవసారి కాల్పులు అక్రమమనీపేర్కొంటూ 111 పేజీలనివేదికను సమర్పించారు.

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

(కల్దారు రేట్లు)

హైదరాబాద్, 25-9-1956

120 రేట్ల పల్లా ఒక్కంటికి

దొడ్డు బియ్యం	50-0-0	52-0-0
సంబర్లు	52-8-0	54-0-0
సాంబర్లు	61-0-0	62-8-0
సూకలు	38-8-0	41-0-0
వరంగల్ సాం॥	62-0-0	63-0-0
కందులు పెద్దవి	45-0-0	46-0-0
కందులుతిన్నవి	41-0-0	42-8-0
మినుములు	50-0-0	50-8-0
పెసరలు	40-0-0	43-0-0
శెనగలు	40-0-0	44-8-0
తెల్లజొన్నలు	48-0-0	52-0-0
పచ్చజొన్నలు	41-8-0	43-8-0
మిరపకాయలు	160-0-0	200-0-0
తొడ్డుమిర్చి	140-0-0	160-0-0
పసుపు	60-0-0	80-0-0
పెనట్సు	33-0-0	45-0-0
ఉల్లిగడ్డ కొత్తది		7-12-0
చింతపండు కొత్తది	40-0-0	55-0-0
తెల్లనువ్వులు	110-0-0	120-0-0
ఇలాతిపలుకుచి॥ (సం॥ 1 కి)		56-0-0
శోభనకస్తూరి (సం॥1 కి)		68-0-0
ఆముదాలు		57-0-0
పెద్దకరిబిడ్డు		60-0-0
చిన్నకరిబిడ్డు	55-0-0	58-8-0
శనగపప్పు	50-0-0	52-8-0
పెసరపప్పు	55-0-0	60-0-0
మినుపప్పు	80-0-0	82-0-0
లంకపిండి	47-0-0	46-0-0
ధనియాలు	56-7-0	67-8-0
పులవలు	25-0-0	26-0-0

12 రేట్ల పుణుము

అల్లం	4-0-0	5-0-0
యాల్లిగడ్డ	6-8-0	8-0-0
పల్కు-నూనె		15-8-0
ఆలుగడ్డ		3-12-0

40 రేట్ల పుణుము

పుల్లిగడ పొడి	12-0-0	14-0-0
యిప్పతలుకు		45-0-0

ఈ ప్రకారము తూకాలు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టినట్లయితే కలు పంపవచ్చును- తెప్పించుకోవచ్చును-

పెండి, బంగారు ధరలు

సమద్రాల రాఘులు గారి చంద్రయ్య దుకాణం, సిద్దంబర్ బజార్ టెలిఫోన్ నెం. 4890.

హైదరాబాదు, సెప్టెంబర్ 25

బంగారం	109-0-0
అశోకచక్ర	103-8-0
నవరసు	68-0-0
బండి 100 తూ	172-8-0
బిరల్ల	1-12-0

శ్రీ మాధవరెడ్డి పై దుండగుల దాడి

సుల్తానాబాద్, సెప్టెం 24

సుల్తానాబాద్‌లో సెప్టెంబర్ 14వతేదీన శ్రీ మాధవరెడ్డిని మరియు అతని అన్నను వారి యింటిలో పుండగ కొంతమంది దుండగులు వారిని ముట్టడించి అధికముగా దెబ్బలుకొట్టారు. దీనికి కారణము యీదుండగులు యిటివరకు అమాయకులపై చేసిన దౌర్జన్యములకు అతడు యెదురుకొనుటయేనని భావించబడుతున్నది. యీ విషయమై పోలీసు అధికారులకు తెలియజేయ బడినదని తెలుస్తున్నది.

6 వ సంయుక్త వారము

ఈ చిత్రమును చూచిన వాళ్ళు మళ్ళీ "చూడాలని వుంది" అంటారు. ఇంకా చూడనివాళ్ళు త్వరగా "చూడాలని వుంది" అంటారు. చూస్తే మళ్ళీ చూడండి! చూడకపోతే నేడే చూడండి.

అనుపమ వారి

"ముద్దుబిడ్డ"

(తెలుగు)

నటీ నటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం, నాగయ్య, జగ్గయ్య, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, మాస్టర్ వర్మ.

సాగర్ ప్యారడైజ్ హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-0, 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్.

Cima. నవయుగ రిలీజ్.

సెప్టెంబరు 28 తేది శుక్రవారం నుండి గొప్ప విడుదల.

నూతన పాటలు, నూతననృత్యములతో మీఅభిమాననటుడువస్తున్నాడు.

భగవాన్ బ్రదర్స్

"కర్-బలా"

తా; భగవాన్, శశికళ, నసీర్ ఖాన్, ప్రాణ్, వసంతరావు, బాబురావు,

క్రిష్ణా పిక్చర్ప్యాలెస్ మినర్వా

హైద్రాబాద్. సైఫాబాద్. సికింద్రాబాద్.

కర్నాటక్ ఫిలిమ్స్ లిమిటెడ్ ద్వారా విడుదల.

(Trupix)

అద్భుతమైన 6 వ వారము

ఆల్ ఇండియా పిక్చర్స్

'అన్‌జాన్'

జమ్‌ఉద్ మహల్ హైద్రాబాద్.

నేడు 2 ఆటలు:- 6-30, 9-30 గం॥

Trupix. జనరల్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెని విడుదల.

సెప్టెంబరు 28 తేదీ శుక్రవారము నుండి గొప్ప విడుదల.

పూర్వపు పౌరాణిక చిత్రముల అన్నిటికన్న మిన్నయై నూతన పంథాలో తీయబడిన మహత్తర పౌరాణిక గాథ.

డి. కె. ఫిలిమ్స్ సమర్పించు

"పతిత పావన్"

(నాందేవ్ చరిత్ర)

తా॥ సులోచన, సప్రు, లలితాపవార్, సులోచన ఛటర్జి, ఉల్లాస్, బిపిన్‌గుప్త, మారుతి, జీవన్.

ఒకే పర్యాయము:

దిల్ షాద్ హైద్రాబాద్. & చిత్రా సికింద్రాబాద్.

Cima. రషీద్ మెహతా అండ్ కో.

గ్రకటన

1956 సం॥ జనవరి నెలలో ఈ క్రింద నీయబడిన అంశములను పరిశీలించుటకు భారతప్రభుత్వమందలి, ఆర్థికమంత్రిత్వశాఖవారు పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. రఘురామయ్యగారి అధ్యక్షతను, ఒక పొగాకు ప్రవీణుల కమిటీని ఏర్పాటు చేసిరి.

(i) బీడీలకు ఉపయోగపడు పొగాకుపై విధించెడు సెంట్రల్ ఎక్సైజు పన్ను విధానము.

(ii) పొగాకు పండించే వారి పంటను అంతనాశేయుట, పన్ను చెల్లించుటకు చూపే పొగాకు ఏర్పాటులు.

(iii) మార్గమధ్యమందుగాని, నిల్వవలనగాని, పొగాకు తయారుచేయనపుడు గాని కల్గినతరుగులపై ప్రస్తుతపు అమలులోనున్న విధానములు.

(2) పైన చెప్పబడిన కమిటీ 1956 అక్టోబరు నెలలో 4 వ తేదీన సంటూరునకును, 5 వ తేదీన పత్తెపల్లి, 7, 8 తేదీలలో హైదరాబాదు పట్టణమును రానున్నది.

(3) ఈ పత్రికను సూచించు కార్యనిర్వాహకులముల వివరములు ఇండియా ప్రభుత్వపు ఆర్థికమంత్రివర్గముచే 17-1-56 తేదీన చేసిన ప్రకటనలో చూడవచ్చును. ఈ ప్రత్యేకసభ ఈ క్రింది సభ్యులను కలిగియున్నది.

1. శ్రీ ఆర్. ఎస్. మిశ్రా, సెంట్రల్ ఎక్సైజు కలక్టరు, అలహాబాదు.	కార్యదర్శి
2. శ్రీ ఎమ్. నాగేశ్వరరావు, ఆంధ్ర శాసనసభ్యుడు.	సభ్యుడు
3. శ్రీ ఎమ్. అబుబేకరు, ఎమ్. ఎ. బి. ఎల్. పల్లికేరు.	సభ్యుడు
4. శ్రీ ఆర్. ఎ. పాటిల్, జిల్లాబోర్డు అధ్యక్షుడు, దక్షిణసతారా, సంగలి జిల్లా.	సభ్యుడు
5. శ్రీ సుబ్రహ్మణ్యం అయ్యాబు, పి. ఓ. చారిస్‌నగర్, దర్భంగజిల్లా.	సభ్యుడు
6. శ్రీ ఫలభాయి, డి. పటేల్ గుజరాతు వ్యాపారస్థుల ప్రతినిధి.	సభ్యుడు
7. డాక్టరు ఎమ్.ఎస్. పాటిల్ కార్యదర్శి, ఇండియా కేంద్ర పొగాకు సభ.	సభ్యుడు
8. డాక్టరు ఎమ్. బి. ఘాట్గి, ఇండియా ప్రభుత్వ వ్యవసాయ సలహాకారు.	సభ్యుడు
9. డాక్టరు జి. జి. పర్నేకు, బొంబాయి రాష్ట్ర వ్యవసాయ డైరెక్టరు, పూనా.	సభ్యుడు

గొప్పవేలము

చౌదరీటాకీసు, సినిమా హాలు, వరంగల్లు 20-10-1956 వ తేదీన వేలము వేయబడును మంచి లాభాలు తీయుచున్న హాలు. పట్టణం మధ్యలో, బహుజన సమ్మర్దమైన ప్రదేశములో అందరికి అందుబాటులో యున్నది. పెట్టుబడి పెట్టే వారలకు అపూర్వ అవకాశము త్వర పడవలెను.

వివరాలకు:

యల్. యస్. ఆర్. చౌదరి.

యం. కాం. యల్. యల్. బి.

చౌదరి టాకీస్ తరఫున

అడ్వొకేట్, హన్మకొండ.

హైద్రాబాదుకు రాక

కనిగాజ్ పండిట్, దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాత నవరత్న కల్ప కనిపెట్టిన వారు.

హైద్రాబాదు నందు ప్రతి నెల 29 వ తేది

షాదీమహాల్ హోటల్ కింగ్‌కోఠిరోడు, ఫోన్: 55591 సంప్రదించు వేళలు: ఉ॥ 9-30 నుండి మ॥ 12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటల వరకు వారిని కలిసి నలవా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్న కల్ప" వాడండి: రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణివగైరా తొమ్మిది విలువగల రాళ్ళు కలిసినవి.

అన్నివిధముల దీర్ఘవ్యాధుల నిర్మూలనకు:

ఈమందును ఉపయోగించండి. సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే మందు.

అన్ని క్యాంపుల అడ్రసులకు మరియు ఉచిత లిటరేచరుకు వ్రాయండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)
Grams: Navaratna.

లేఖావళి

[కిందట పేజి తరువాయి]

"దివ్యవాణి" "అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు నాకదాని పేర్పరుచుటవలసిన యావసరము మాకు కనపడుటలేదు" అని కూడా స్పష్టపరచినది- ఈ ఉపదేశాలనైనా ఇద్దరు ముఖ్యులుంత్రులూ, సమాచార శాఖోద్యోగులూగ్రహించి విజ్ఞతనూ వివేకాన్ని ప్రదర్శిస్తారో కాలం నిర్ణయించవలసియున్నది. తె. ర. సంఘం కూడా దయనీయమైఉన్న తమ పరిస్థితిని సింహావలోకనం చేసుకుంటుందనే ఆశిద్దాం.

ఇట్లు
25-9-56 జి. సత్యనారాయణ
వివేక వర్ధని కళాశాల
హైద్రాబాద్

పి. ఎస్. పి. జాతీయకార్యవర్గ సమావేశం వాయిదా

కలకత్తా, సెప్టెంబర్ 25

అక్టోబరు మూడోవారంలో కలకత్తాలో జరుగవలసి ఉన్న పి.ఎస్.పి జాతీయకార్యవర్గసమావేశం మరొకసారి నవంబరు ఆఖరులు వాయిదావేయగలదని తెలుస్తున్నది.

నవంబరు 1నుండి 11 వరకు బొంబాయిలో జరుగనున్న ఆసియా సోషలిస్టుసమావేశంధృష్ట్యా యీవాయిదా అభ్యర్థించబడింది.

హైద్రాబాద్ గుడిసేటివారి సంఘం

హైద్రాబాద్, సెప్టెం 25

హైడి. విశ్వనాథ్ అధ్యక్షుడుగాను కె. పుల్లయ్య ఉపాధ్యక్షుడుగాను హైద్రాబాద్ గుడిసేటివారి సంఘం గాలిపూరాలో ఏర్పరచబడినది. దీనికి ఎస్. హెచ్. నాగభూషణం కార్యదర్శి మొహబ్బత్ ఖాన్సీనా లీగల్ ఎడ్వయిజర్ వెంకయ్య కోశాధికారి.

పి. ఎస్. పి. జాతీయకార్యవర్గ సమావేశం వాయిదా

కలకత్తా, సెప్టెంబర్ 25

అక్టోబరు మూడోవారంలో కలకత్తాలో జరుగవలసి ఉన్న పి.ఎస్.పి జాతీయకార్యవర్గసమావేశం మరొకసారి నవంబరు ఆఖరులు వాయిదావేయగలదని తెలుస్తున్నది.

నవంబరు 1నుండి 11 వరకు బొంబాయిలో జరుగనున్న ఆసియా సోషలిస్టుసమావేశంధృష్ట్యా యీవాయిదా అభ్యర్థించబడింది.

హైద్రాబాద్ గుడిసేటివారి సంఘం

హైద్రాబాద్, సెప్టెం 25

హైడి. విశ్వనాథ్ అధ్యక్షుడుగాను కె. పుల్లయ్య ఉపాధ్యక్షుడుగాను హైద్రాబాద్ గుడిసేటివారి సంఘం గాలిపూరాలో ఏర్పరచబడినది. దీనికి ఎస్. హెచ్. నాగభూషణం కార్యదర్శి మొహబ్బత్ ఖాన్సీనా లీగల్ ఎడ్వయిజర్ వెంకయ్య కోశాధికారి.

10 వ సంయుక్త వారము.

గురుదత్ వారి 'సి-ఐ-డి'

హ్యాలెస్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.
(Trupix) విజయ రిలీజ్.

నేడే చూడండి.

రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాదు.

వరిమళం పిక్చర్స్ వారి

'ప్రజారాజ్యం'

(తెలుగు)

తా; అంజలి, పద్మిని, కె. ఆర్. రామస్వామి

నేడు 2 ఆటలు : 6-15, 9-30 గం॥

Cima పూర్ణా రిలీజ్

పత్రికల పొగడ్తలు:

ఈ యుగములో అత్యుత్తమమైన చిత్రము ... ప్రెస్ అఫ్ ఇండియా

కథ, నృత్యములు దైవత సాటి ఈ న్యూఢిల్లీలో గల గొప్పతనము. ... హిందుస్తాన్ టైమ్స్

భాషారాష్ట్ర అవతరణ సమయమునకు తగిన చిత్రము. ... భారత్ జ్యోతి.

డి. లక్ష్మి ఫిలిమ్స్ వారి

"న్యూ ఢిల్లీ"

తా; వైజయంతిమాల, కిషోర్ కుమార్, జబీన్, నజీర్ హుస్సేన్, ధుమల్ & రాధాక్రిష్ణన్.

దర్శకత్వము: మోహన్ సైగల్. సంగీతము: శంకర్ జైకిషన్.

28-9-56 నుండి గొప్ప విడుదల.

రాయల్ & లిబర్టి

హైద్రాబాద్. హైద్రాబాద్.
(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

జపాన్‌లోని కుటీర చిన్నతరహా పరిశ్రమలు

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి ఆసక్తి

టోకియో, సెప్టెం 25

మూడువారాలపాటు జపాన్‌ను పర్యటించుటకై ఇక్కడికి వచ్చిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ నాలుగవరోజు నుండి ఐదువందలవరకు జపాన్ చిన్నతరహా పరిశ్రమల పెట్టెనియన్లను కొంత యంత్రసామగ్రిని భారతదేశ అవసరములకై వినియోగించుకొనవలెననే కాంక్షను వ్యక్తంచేశారు.

ఓసాకా పారిశ్రామికంలోను జపాన్ రాజధాని నగరంచుట్టుపుగల కుటీర పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమల ఫ్యాక్టరీలదర్శించి వచ్చేవారం డా॥ రాయ్ భారతదేశానికి ప్రయోజనపడుతారు- వీరు చేతితో నూలు వడికేయంత్రాలు, గొడుగులతయారీ కేంద్రపరిశ్రమ పనిముట్లు, అద్దకం, విద్యుత్ శక్తుల ఉత్పత్తి, చర్మపరిశ్రమ మున్నగువాటిపట్ల ఎక్కువఆసక్తిని కనబరిచారు- జపాన్ సాంకేతిక నిపుణులను చిన్నతరహాయంత్రాలను భారతదేశానికి తెప్పించుకొనేవిషయమై జపాన్ బాణిజ్యమంత్రి మరియు వ్యవసాయఉపమంత్రితోను సంప్రతించారు, ఇక్కడివరిసాగును పరిశీలించారు.

పశ్చిమబెంగాల్‌కు కాందిశీకుల అధికంగావచ్చడం ఈరాష్ట్రంలో కుటీర మరియు చిన్నతరహా పరిశ్రమల పెంపొందించవలసిన అవశ్యకత అధికమవుతున్నదని వీటిఅభివృద్ధికై ఈరాష్ట్రానికి పంచవర్షప్రణాళికను ఒకటి సిద్ధంచేయగలమని డా॥రాయ్ అన్నారు.

శ్రీ ముత్యాలరావు

అంతర్జాతీయ సాంఘిక సేవా మహాసభలో పాల్గొని తిరిగి రాక

హైద్రాబాదు, సెప్టెం 25

మ్యూనిచ్ (జర్మనీ)లో ఆగస్టు 4 నుండి 11 వరకు జరిగిన అంతర్జాతీయ సాంఘిక సేవా మహా సభలో పాల్గొని హరిజన ఎం. ఎల్. ఎ. ముత్యాలరావు హైద్రాబాద్‌కుతిరిగి వచ్చారు. భారత దేశం నుండి ఈ మహాసభకు ముప్పది మంది డెలిగేట్లు హాజరైనారు. హంబ్రిద్రాబాద్‌నుండి శ్రీ ముత్యాలరావు మరియు మిస్ ఖాన్ వెళ్ళినారు. భారత దేశానికి తిరిగివస్తూ ముత్యాలరావు లండన్, బ్యారిస్, బెల్జియం, హాలండ్, జర్మనీ స్విట్జర్‌లాండ్, రోమ్, ఈజిప్టు, టూర్సు ఆఫ్రికాలకు వెళ్ళివచ్చారు.

25 మణుగుల గంజాయిపట్టుబడి

ఆరుగురి అరెస్టు

నరసన్నపేట, సెప్టెం 25

విజిలెన్స్ పోలీసు గతవారం ఇక్కడ దొంగచాటుగా నిలువచేయబడిన నేపాలీ గంజాయిని పట్టుకొన్నది. ఇది సుమారు 25 మణుగులు ఉన్నది దీనివిలువ రు. లక్షవరకు ఉంటుంది- గంజాయి దొరికినఇంటిలోని ఆరుగురు అరెస్టుచేయబడినారు.

జనరల్ ఎన్నికలు ఫిబ్రవరి మార్చిమాసములలోనే

పూనా, సెప్టెం 25

జనరల్ ఎన్నికలు వచ్చే ఫిబ్రవరి మాసాంతంలోనైనా లేక మార్చి మాసారంభంలోనైనా జరుగగలవని కేంద్రరైల్వే శాఖామంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి ఇక్కడ గత రాత్రి ఒక బహిరంగసభలో వ్యక్తపరిచారు.

శ్రీ వెంకటేశం నిరాహార దీక్ష

ప్రభుత్వం కమిటీని నియమించే వరకూ విరమించడట

హైద్రాబాద్, సెప్టెం 25.

నిన్నరాత్రి పోలీసులచే ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చబడిన శ్రీ జె. వెంకటేశం ఎం- ఎల్- ఏ- (పి- ఎస్- పి-) యింకనూ నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. ఆయన ఈ దీక్షను ప్రారంభించి 10 రోజులయింది-

ఆసుపత్రిలోని డాక్టర్లు గ్లూకోజు, కాల్సియం యింజక్షనులను తీసుకొనవలసిందిగా శ్రీ వెంకటేశంను కోరారు- కాని ఆయన సమ్మతించలేదు- అయినా రక్తపరీక్ష జరిగింది.

రోడ్డు ట్రాన్సుపోర్టు శాఖలో డిస్చార్జి అయిన పనివారల కేసులన్ని దర్యాప్తుచేయడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించేవరకూ తాను నిరాహారదీక్షను కొనసాగిస్తానని నేటి ఉదయం తనను చూడవచ్చిన పోలీసు అధికారికి శ్రీ వెంకటేశం చెప్పారు- అవినీతిని సమర్థించడానికిగాక అన్యాయం, బంధుప్రీతి, భాషాతత్వాలను అణచివేయడానికి తన దీక్ష ఉద్దేశించబడిందని ఆయన అన్నారు.

సహకారంలో డిప్లొమా పరీక్ష

హైద్రాబాద్, సెప్టెంబర్ 25

సహకారంలో డిప్లొమా పరీక్ష 1956 అక్టోబరు 16వ తేదీనుండి సహకార శిక్షణ కళాశాలలో జరుగగలదు. ప్రతిరోజూ ఉదయం 10గం. మొదలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు దినానికి ఒక ప్రశ్నపత్రం చొప్పున పరీక్ష జరుగగలదు.

ఈ పరీక్షలో ప్రవేశానికై నిర్ణీత ఫారాలపై దరఖాస్తులు వచ్చిన 1956 అక్టోబరు 6వ తేదీవరకు పైకళాశాలలో అందచేయవలెను. దరఖాస్తుతో పాటు రూ. 10ల పరీక్షఫీజు చెల్లించవలెను. విద్యైనా ఒక గ్రూపుకుగాని లేదా అన్ని గ్రూపులకుగాని ఫీజు ఇంతే మొత్తం తీసుకొనబడగలదు. దరఖాస్తు ఫారాలు పైకళాశాలలో ఫారం ఒకటికి రెండణాల చొప్పున లభించగలవు. ఈ విషయంలో ఇతర వివరాలకై హైద్రాబాద్ దర్శకుడు, గన్‌ఫౌండ్రీలోగల సహకార శిక్షణ కళాశాల ప్రిన్సిపాలుగారిని సంప్రతించవచ్చును.

అఖిల హైద్రాబాదు గ్రామాధికారుల సంఘం

హైద్రాబాద్, సెప్టెం 25

ఈనెల 22, 23 తేదీలలో శనివారపుపేట యందు కరీంనగరము నందు హైగ్రామాధికారులవ ఘ సర్వసభ్య సమావేశం జరిగెను. ప్రత్యేక ఆహ్వానితులు సభ్యులు చేలకొలదిమంది సమావేశములో పాల్గొనిరి. ఈ సభ అందు వినోదకార్యక్రమములుకూడా ఏర్పరచబడినవి. ఆదివారం 6 గంటలకు కార్యవర్గ సమావేశంలో (10) తీర్మానములు యేకగ్రీవముగా ఆమోదింపబడెను. గ్రామాధికారుల కష్టముల కడుశ్రద్ధతోవిని తగు సహాయం చేయుచున్న పూజనీయులగు ముఖ్యమంత్రి మరియు రెవిన్యూ మంత్రిగారలకు యీసంఘమువారుహృదయపూర్వకముగా కృతజ్ఞతల తెలిపిరి.

బొంబాయిలో కుంభవృష్టి

బొంబాయి, సెప్టెం 25

బొంబాయి నగరంలోను, చుట్టుపట్లను కుంభవృష్టి కురిసినందున పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై పోయాయి.

ఈ వర్షంవల్ల రవాణా సౌకర్యాలన్నీ దెబ్బతిన్నాయి- సబర్బన్ రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నాయి.

ప్రజల కోరికపై 2 వ వారముకు పొడిగింపబడినది.

బుధ గురువారములు

తగ్గింపు రేట్లలో సా॥ 2-30 గం. ప్రత్యేక మ్యాటినీలు

విజయ హ్రిదక్షన్స్ వారి.

మిస్సమ్మ [తెలుగు]

తా॥ సావిత్రి, జెమిని, యస్. టి. రామారావు, రేలంగి.

అశోక్ టాకీస్. హైద్రాబాద్
Trupix

నమితి తగుచర్య గైకొనకుంటే...

కాలువ వినియోగ దేశాలే పూనుకొన గలవట

కాన్బెర్రా, సెప్టెం 25

సోవియట్ రష్యా అడ్డుపడటం వలన ఐక్యరాజ్యసమితి సూయజ్ కాలువ సమస్యపై తగుచర్య గైకొనలేకపోతే కాలువను వినియోగించే దేశాలు తమంతతాముగా కొన్ని నిబంధనల్ని విధించగలవని ఆస్ట్రేలియా ప్రధాని రాబర్టు మెంజీస్ పేర్కొన్నారు.

కాను పంచరాజ్యాల సూయజ్ కమిటీ అధ్యక్షుడుగా కైరోకు వెళ్ళి వచ్చిన తరువాత ప్రజాప్రతినిధుల సభలో లోతిసారిగా ప్రకటన చేస్తున్న మెంజీస్ ఈవిధ్వంసకర్య అరికట్టబడి, కాలువకు అంతర్జాతీయ స్థాయి కల్పించబడకుంటే అనేక దేశాలు నష్టపడగలవన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో సంస్కృత బోధన

ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, సెప్టెం 25

రాష్ట్రంలో సంస్కృత విద్యాభ్యాసానికి సంబంధించిన ప్రభుత్వ దర్యాప్తిని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు రాష్ట్ర శాసన సభలో వివరించారు.

రాష్ట్రంలోని 663 ఉన్నత పాఠశాలలలోను, 93 పాఠశాలలలోను సంస్కృతం ఒక సబ్జెక్టుగా బోధించబడుతున్నది. ఓరియంటల్ పాఠశాలలన్నిటిలో సంస్కృతబోధన నిర్బంధముగా జరుగుచున్నది- అందు ఆరవ ఫారంవరకు రాష్ట్ర ఫీజా వేసికరించబడదు. (వారి తలిదండ్రుల వార్షికాదాయం రు. 1800 కు మించకుండా ఉన్న యెడల)

సంస్కృత బోధనను ప్రవేశపెట్టాలని ఏ పాఠశాల అయినా వాంఛిస్తుంటే ప్రభుత్వం మూడు సంవత్సరాలవరకూ పూర్తిగా ఖర్చును భరించగలదు-

ఆంధ్ర విశ్వ విద్యాలయం యీ విద్యా సంవత్సరంనుండే సంస్కృతంలో అనర్సుకోర్సును ప్రవేశపెట్టినది- విశ్వవిద్యాలయానికి యిచ్చే గ్రాంటురూపంలో ఉద్యోగస్థులందానికి అయ్యేఖర్చులో సగాన్ని భరించడానికి ప్రభుత్వం సిద్ధంగాఉంది-

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుతోసహా బహుకాంగ్రెసు శాసనసభా పార్టీలోనిఅనేకమంది ప్రముఖ సభ్యులు సెకండరీ పాఠశాలల ప్రణాళికలో సంస్కృతాన్ని నిర్బంధపరచవలసిందేయాలని భావిస్తున్నారు- ఈ విషయమై అంతిమ నిర్ణయానికి వచ్చేముందు సంస్కృతానికి అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని క్రోడీకరించడం మంచిదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రరాజధానులలో కేంద్ర కార్యాలయాలు

నెలలోల్ప ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, సెప్టెం 25

కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను రాష్ట్రాల పునర్నిర్మాణ అనంతరం రాష్ట్ర రాజధాని నగరాల స్థాయిని కోల్పోయే కొన్ని నగరాలలో నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ నగరాలప్రాధాన్యమును గలిపి రాష్ట్రాల పునర్నిర్మాణం ఫలితంగా అక్కడి ప్రజలు నష్టపడకుండా చూడడమే ఈ సంకల్పంయొక్క ఆశయమని తెలుస్తున్నది.

ఆయా నగరాలలో ఏర్పాటు చేయవలసిన కార్యాలయాల విషయమై కొన్ని సూచనలు వివిధ మంత్రివర్గాలకు పంపించబడినట్లు తెలుస్తున్నది.

బాలిక గామారిన 15 ఏండ్ల బాలుడు

మిడ్నపూర్, సెప్టెంబర్ 25

కొద్దిరోజులక్రితం కడుపుబ్బాట్టితో బాధపడుతున్నందున సదార్ ఆసుపత్రిలో చేర్చబడిన ఒక 15 సంవత్సరాలబాలుడు లింగమార్పుకునురికాపడంవలన యిప్పుడతనిని స్త్రీలవార్డుకు పంపించారు.

ఈడెన్‌తో మీనన్ చర్చలు

లండన్, సెప్టెం 25

భారత మంత్రి శ్రీ వి- కె- కృష్ణ మీనన్ నేడు బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్‌ను కలిశారు- వారు సూయజ్ సమస్యపైచర్చించినట్లు తెలుస్తున్నది-

ఈడెన్ అధ్యక్షతలో బ్రిటిష్ మంత్రివర్గం యింతకుముందు సమావేశమై సూయజ్ సమస్యను చర్చించినది. రేపు ఈడెన్, విదేశాంగ మంత్రి సెల్విన్‌లాయిడ్‌తో కలిసి ప్యారిస్ వెళ్ళే విషయంకూడ చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది.

రెళ్ళ రాక పోకలకు ఆటంకం

కలకత్తాలో ప్రదర్శకులచర్యలు

కలకత్తా, సెప్టెం 25

ప్రదర్శనలు చేస్తున్న జన సమూహం అవరోధాలు కల్గించడం వలన యిక్కడకు వచ్చిపోయే రైళ్ల వేళలలో చాల ఆలస్యమైనది. అయినా హౌరా డివిజన్‌లో ఈ అవరోధాలు తొలగించబడినవి. మధ్యాహ్నం 3 గంటల తరువాత ఎట్టి దుస్సంఘటనలూ జరుగలేదు.

కలకత్తా రైల్వేల పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ నేడొక పత్రికా ప్రకటనలో ఈ విషయాల్ని పేర్కొన్నారు.

సమ్మెపై ప్రభుత్వ ప్రకటన

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేటి రాత్రి పత్రికలపై ఒక ప్రకటనను జారీచేస్తూ రాష్ట్ర న్యాయితసమ్మె కొంతవరకే జరిగినదని ఏ ప్రదేశం నందీ దుస్సంఘటన జరిగినవార్త రాలేదని పేర్కొన్నది.

ప్రయివేటు ట్రాన్సుపోర్టుమరియు అనేక టాక్సీలు, రిక్షాలు మామూలుగన తిరిగినవనీ, ట్రాములు మాత్రం నడవలేదనీ ఆ ప్రకటనలో పేర్కొనబడింది. కార్యాలయాలకు చాల మంది రాలేదు. పాఠశాలలు, కళాశాలలన్ని మూసివేయబడినవి.

అనేక ప్రదేశాలలో పికెటింగ్ జరిగింది.

కొన్నిచోట్ల మిదినాపూర్ జిల్లాలో ఫ్యాక్టరీలు, మిల్లులు తెరచి ఉన్నవి. కాణిగంజిలో కొంతవరకు హర్తాల్ జరిగింది అన్నిచోట్లా పాఠశాలలూ, కళాశాలలూ మూసివేయబడినవి.

ట్రాన్సుపోర్టు సర్వీసులేయి హర్తాల్ వలన కొంతవరకు నిలిచిపోయినవి.

హైద్రాబాద్ స్టేట్ బ్యాంక్ షేరు పెట్టుబడి

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాకు మార్పిడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

హైద్రాబాద్ స్టేట్ బ్యాంక్ షేరు పెట్టుబడిని అక్టోబర్ 22 నుండి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాకు మార్చుతూ దానికి సంబంధించిన నష్టము మేనేజిమెంటు తదితర విషయాలను కాపిస్తూ రాష్ట్రపతి నేడొక ఆర్డినెన్సును జారీచేశారు.

ఈవిషయమై ఒక బిల్లు గత పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టబడింది. అయితే సభ వాయిదాపడేలోగా అది పరిశీలించబడలేదు.

వన్యమృగముల చిత్రరచన ఛాయాచిత్రాల పోటీలు

హైద్రాబాద్, సెప్టెంబర్ 25

వన్యమృగముల సంరక్షణ సప్తాహం సందర్భంగా 1956 అక్టోబరు 6,7 తేదీలలో అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం ఆవరణలోగల సోవియట్ స్టాల్‌లో వన్యమృగముల చిత్రరచన మరియు ఛాయాచిత్రాల పోటీని ఏర్పాటుచేయడానికి తలపెట్టబడింది. కనుక ఈపోటీ ప్రదర్శనానికి పంపదలచే చిత్రములను, ఛాయాచిత్రాలను 1956 అక్టోబరు 4 వ తేదీవరకు హైదర్‌గూడా, కింగ్‌కోఠీ రోడ్డుపై గల ప్రభుత్వ లలితకళల కళాశాల ప్రిన్సిపాలుగారికి అందచేయవలెను.

కుల్‌జామ్

అకస్మికంగా వచ్చే ప్రతిరోగానికిచికిత్స

అన్నివిధాలనొప్పులకు, దెబ్బలకు గాయములకు, వాపులకు, ప్లేగు కాల్రా, విషపురుగుల, కాట్లకు దివ్యౌషధం. సర్వవిధాలపాట్ట నొప్పులను మాన్పును.

ఒకసీసాసదాసమీపంలో ఉంచుడి

పెల- 3 మాసాలు- 0-6-0
6 మాసాలు- 0-11-0
1 తులము - 1-4-0

అహమద్ అండ్ కంపెనీ.
అతి పురాతన ప్రఖ్యాత బాటు స్టేట్
హామీదర్శి దవాఖానా (రజి) డిస్ట్రిబ్యూటర్

ఆర్థికశాఖలో ఉద్యోగాలు

కొన్నిచోట్ల మినహా జిల్లాలలో ఫ్యాక్టరీలు, మిల్లులు తెరచి ఉన్నవి. కాణిగంజిలో కొంతవరకు హర్తాల్ జరిగింది అన్నిచోట్లా పాఠశాలలూ, కళాశాలలూ మూసివేయబడినవి.

ట్రాన్సుపోర్టు సర్వీసులేయి హర్తాల్ వలన కొంతవరకు నిలిచిపోయినవి.

హైద్రాబాద్ స్టేట్ బ్యాంక్ షేరు పెట్టుబడి

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాకు మార్పిడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

హైద్రాబాద్ స్టేట్ బ్యాంక్ షేరు పెట్టుబడిని అక్టోబర్ 22 నుండి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాకు మార్చుతూ దానికి సంబంధించిన నష్టము మేనేజిమెంటు తదితర విషయాలను కాపిస్తూ రాష్ట్రపతి నేడొక ఆర్డినెన్సును జారీచేశారు.

ఈవిషయమై ఒక బిల్లు గత పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టబడింది. అయితే సభ వాయిదాపడేలోగా అది పరిశీలించబడలేదు.

వన్యమృగముల చిత్రరచన ఛాయాచిత్రాల పోటీలు

హైద్రాబాద్, సెప్టెంబర్ 25

వన్యమృగముల సంరక్షణ సప్తాహం సందర్భంగా 1956 అక్టోబరు 6,7 తేదీలలో అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం ఆవరణలోగల సోవియట్ స్టాల్‌లో వన్యమృగముల చిత్రరచన మరియు ఛాయాచిత్రాల పోటీని ఏర్పాటుచేయడానికి తలపెట్టబడింది. కనుక ఈపోటీ ప్రదర్శనానికి పంపదలచే చిత్రములను, ఛాయాచిత్రాలను 1956 అక్టోబరు 4 వ తేదీవరకు హైదర్‌గూడా, కింగ్‌కోఠీ రోడ్డుపై గల ప్రభుత్వ లలితకళల కళాశాల ప్రిన్సిపాలుగారికి అందచేయవలెను.

ది హైద్రాబాద్ ఎగ్రికల్చరల్ కోఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్

హా. కా. హౌస్
పబ్లిక్ గార్డెన్ ఎదుట,
హైద్రాబాద్-దక్కన్-

ప్రకటన

హాకాకు చెందిన సాధారణ, అసాధారణ వాటాదారులందరికి:-

డా॥ ఎమ్. చెన్నారెడ్డిగారి అధ్యక్షతన హాకా హౌస్‌లో తే. 3-10-1956 ఉ॥ 10-0 గం॥ లకు హాకా అసాధారణ సర్వసభ్య సమావేశము జరుగుచున్నది. కావున ఈ సమావేశమునకు అందరు హాజరుకావలెనని కోరనైనది.

ఇట్లు
కె. వి. కేశవులు
24-9-1956, జాయింట్ సెక్రెటరి.

"ఎజండా"

1. 27-3-1955 తేదినాటి సర్వసభ్య సమావేశ చర్యా ధ్రువీకరణ.
2. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా హాకా భవిష్యత్తు పరిశీలన.
3. రాష్ట్రాల పునర్నిర్మాణము దృష్ట్యా హాకా పరిస్థితి గురించి విచారణ.
4. హాకా భవిష్యత్ కార్యక్రమము.
5. హాకా బై-లాస్‌కు ప్రతిపాదింపబడిన సవరణల పరిశీలన.
6. వాటాదారుల నుండి వచ్చిన అనధికార తీర్మానముల పరిశీలన.
7. చైర్మన్ అనుమతిలో మరేవిషయమయినను.

నోటు:- ప్రతి సభ్యుడు సమావేశమునకు హాజరగుటకు ముందు తన సొసైటీ మేనేజింగ్ కమిటీ చేసిన తీర్మానములో సహా ప్రతినిధి సర్టిఫికెటును అందజేయవలెను.

30 సంవత్సరాలు గడచినవి.....!

ఈ దీర్ఘకాలములో జిందా తిలస్మాత్ లక్షల ప్రజలను పడిశము, నంజు, రొంప, చలిజ్వరము, దగ్గు, వాంతిభేదులు, ప్లేగు మున్నగు రోగముల బారినుండి రక్షించినది.

మరియు నేడును

ఇది మీ సేవలో అధిక ప్రతిభావంతముగా పని చేయుటకు సిద్ధముగానున్నది. ఆకస్మిక రోగముల నణచుటకు ఈ జిందా తిలస్మాత్ ఒక్కొక్క చుక్క అమృతముగా పనిచేయును. ప్రతిచోట లభించును.

(Univarsal)

Edited, Printed Published by N. Narotham Reddy M.A. at the Golkonda Publications Ltd, Hyderabad